


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 214 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 13 శుక్రవారం సెప్టెంబరు 2024 పేజీలు: 16 వెల: రూ. 6/-




## కేయూ భూములపై ? విజి'లెన్స్'

రూ.కోట్లు విలువైన యూనివర్సిటీ భూములను అధికారులే నొక్కేస్తున్నారంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టారు.ఆ తరువాత అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో ఇదివరకు వీసీతో పాటు ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత ప్రభుత్వ పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తరువాత మరోసారి ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీకి కూడా ఫిర్యాదు చేశారుఅకుట్ ఫిర్యాదుతో పాటు కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణ విజ్ఞప్తి మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కాకతీయ యూనివర్సిటీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు.

- సర్వే నెంబర్ 229 భూములలో ఆక్రమణలు
- కబ్జాలు తేల్చే పనిలో అధికార యంత్రాంగం
- హద్దులు గుర్తించి మార్కింగ్ చేసిన జాయింట్ ఇన్ స్పెక్షన్ టీమ్
- ఆరోపణలు ఎదుర్కొంటున్న దాదాపు 76 మందికి నోటీసులు
- పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం

వరంగల్, సెప్టెంబర్ 12, కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ ఫోకస్ పెట్టింది. ఈ మేరకు రెండు రోజులుగా వర్సిటీ చుట్టూ ఉన్న ఆక్రమణలను తేల్చేందుకు సర్వే చేస్తుంది. ముఖ్యంగా సర్వే నెంబర్ 229 భూములలో సర్వే చేసి సరిహద్దు గుర్తించింది. ఇక్కడ ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు రెండు రోజులుగా యూనివర్సిటీ చుట్టూ

మిగతా 2లో

## పాడి వర్సెస్ గాంధీ

- కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతల దాడి
- ఇంటి వద్ద ఉద్రిక్తత.. కేసు నమోదు
- స్టేషన్ బెయిల్‌పై విడుదలైన అరెకపూడి, నాయకులు
- క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గాంధీ డిమాండ్
- దాడిని నిరసిస్తూ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతల ఆందోళన
- నేతల అరెస్టు వేర్వేరు వాహనాల్లో రెండు గంటలు రోడ్లపై తిప్పిన పోలీసులు



16

ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య వివాదం మరింత ముదురుతోంది. కౌశిక్ సవాల్ స్వీకరించిన గాంధీ తన అనుచరులతో కలిసి హైదరాబాద్ కొండాపూర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కౌశిక్‌రెడ్డి దొంగ అని గమనించకుండా పార్టీలో స్థానం ఇచ్చారని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటి నుంచి ఆయన తీరు సరిగాలేదని పేర్కొన్నారు. కౌశిక్‌రెడ్డి తీరు వల్లనే బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందిందని ఆరోపించారు.

## 'లెఫ్ట్ యోధ' ఇకలేరు

- ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఏయిమ్స్‌లో చికిత్స పొందుతూ సీతారం ఏచూరి కన్నుమూత
- ప్రధాని మోదీ,రాహుల్, సీఎంలు రేవంత్, చంద్రబాబు
- మాజీ సీఎంలు కేసీఆర్, వైఎస్ జగన్ సంతాపం



ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో ఆయన గత నెల 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఏచూరి వయసు 72 ఏండ్లు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

2

## పాఠశాలలో సైకో టీచర్

- బాత్రూంలో పిల్లలు బట్టలేకుండా ఉండగా వీడియోలు!
- సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై విద్యార్థినిలు ఆందోళన
- విధుల నుంచి తప్పించి ఎంఈవో



కరీంనగర్, సెప్టెంబర్ 12, తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో వరుసగా ఏదో ఒక రకమైన సంఘటనలు జరుగుతూనే వస్తున్నాయి. ఇటీవల జగిత్యాల జిల్లాలో పాముకాటుకు గురైన విద్యార్థి ఘటన మరువకముందే పెద్దపెల్లి జిల్లాలో మరొక పాముకాటు ఘటన చోటుచేసుకుంది పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్ మండలం గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని పాముకాటు వేయడంతో పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న ఘటన చోటుచేసుకుంది. ఇలా అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న నేపథ్యంలో సిరిసిల్ల జిల్లాలోని గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాలలో మరొక సమస్య వెలుగులోకి వచ్చింది.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో దారుణం చోటుచేసుకుంది. నెలసరి ఉన్న సమయంలో, విద్యార్థినులు బాత్రూంలో స్నానం చేస్తున్న సమయంలో

మిగతా 2లో

## హత్యాచారం కేసులో ఉరిశిక్ష

- స్పెషల్ పోక్సో జడ్జి సంచలన తీర్పు
- 11 నెలల్లో నిందితుడికి శిక్ష
- 27 ఏళ్లలో మరణ శిక్ష ఇదే తొలిసారి



చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హ త్యచేసిన నిందితునికి మరణించే వ రకు ఉరి తీయాలని స్పెషల్ పోక్సో జడ్జి సంచలన తీర్పునిచ్చారని జి ల్లా ఎస్పి రూపేష్ గురువారం తెలిపారు.

### మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన

## ఎస్సి,ఎస్టి వర్గీకరణపై కమిటీ

- సభ్యులుగా ముగ్గురు మంత్రులు, ఎంపీ
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతి కుమారి



ఎస్సీ వర్గీకరణపై అధ్య యనం చేసిన నివేదిక సమర్పించడానికి తెలంగాణ ప్రభు త్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీని ఏ ర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ సీఎస్‌శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## కళాశాలలో సైకో టీచర్

జోత్స్న అనే టీచర్ లేట్ ఎందుకు అవుతుందని డోర్ పగలగొట్టి లోనికి వచ్చి తన ఫోన్ తో వీడియో రికార్డు చేస్తూ తమని కొడుతుందని ఆందోళనకు దిగారు. పీటి టీచర్ ను సస్పెండ్ చేయాలని ట్రైబల్ సోషల్ వెల్ఫేర్



విద్యార్థినులు డిమాండ్ చేస్తున్నారు.500 పైగా విద్యార్థినులకు రెండు బాత్రూంలో ఉండటం చాలా ఇబ్బంది కరంగా ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. పీటి జ్యోత్స్న విద్యార్తినులను పెట్టే ఇబ్బందులు భరించలేక సిరిసిల్ల – సిద్దిపేట ప్రధాన రహదారి పై ధర్నాకు దిగినట్లు బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు తెలిపారు.తాము బాత్రూంలో స్నానం చేస్తున్న సమయంలో లోపలికి వచ్చి బట్టలు లేకుండా వీడియోలు తీస్తూ బూతులు తిడుతూ, కొడుతూ తీసుకెళ్తుందని విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలేజీలో పార్ట్ టైం జాబ్ చేస్తున్న పిటీ జోత్స్న ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక కొట్టిన బెబ్బలని చూపిస్తూ రోదిస్తున్నారు. సైకో టీచర్ ని సస్పెండ్ చేయాలంటూ రోదిస్తున్నారు.విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న మండల ఎంఈఓ రఘుపతి, పోలీసులు జ్యోత్స టీచర్ ను విధుల నుండి తప్పిస్తున్నామని ప్రకటించారు. డీఈఓ హామితో ఇవ్వడంతోనే ఆమెను టీచర్ బాధ్యతల నుంచి తొలగించినట్లు వారు తెలిపారు. ఆ తర్వాతే ఆందోళన విరమించుకున్నారు విద్యార్థినులు.

## లెఫ్ట్ యోధ ఇకలేరు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో ఆయన గత నెల 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఏచూరి వయసు 72 ఏండ్లు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వామపక్ష నేత మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఏపీ మాజీ సీఎం జగన్, సహా పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. ఏచూరి భౌతిక కాయాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం ఎయిమ్స్‌కు దానం చేస్తున్నట్టు ఆయన కుటుంబం ప్రకటించింది. అంతకుముందు ఆయన భౌతిక కాయాన్ని శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఢిల్లీలోని సీపీఎం ప్రధాన కార్యాలయంలో ఉంచనున్నట్టు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో రాణించిన ఏచూరి దేశంలో మార్క్సిస్టు సిద్ధాంతకర్తగా పేరొందారు. ఏచూరి 2015 నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అతి చిన్న వయసులోనే పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికైన ఆయన 1992 నుంచి పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రెండు పర్యాయాలు పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2017లో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపికయ్యారు.

## మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన ఎస్‌సి,ఎస్‌టి వర్గీకరణపై కమిటీ

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణపై అధ్య యనం చేసిన నివేదిక సమర్పించడానికి తెలంగాణ ప్రభు త్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీని ఏ ర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి కో–చైర్మన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ వ్య వహరించనున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపి మల్లు రవి ఉంటారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ విషయంలో ఆగస్టు 1న పంజాబ్ రాష్ట్రం, దేవేందర్ సింగ్ ఇతరుల మధ్య కేసుకు సంబం ధించి ఏడుగురు జడ్జీల సుప్రీంకోర్టు బెంచి వెల్లడించిన తీర్పును, వర్గీకరణకు సంబంధించి ముడిపడి ఉన్న ఇతర అన్ని అంశాలను ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వా నికి నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదికను పరిశీలించాక వర్గీకరణ విషయంలో ప్రభుత్వ ఓ నిర్ణయం తీసుకోనుంది.

## కాకతీయ భూములపై విజిలెన్స్ ?

ఉన్న కబ్జాలు తేల్చే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, గ్రేటర్ వరంగల్ టౌన్ ప్లానింగ్, కాకతీయ యూనివర్సిటీ డెవలప్ మెంట్ ఆఫీసర్స్ తో కలిసి విజిలెన్స్ అధికారులు జాయింట్ ఇన్ స్పెక్షన్ చేస్తున్నారు. ప్రధానంగా ఎప్పటి నుంచో ఆరోపణలున్న సర్వే నెంబర్ 229 భూములపై ప్రత్యేక దృష్టి పెట్టారు. బుధవారం ఆ సర్వే నెంబర్ చుట్టూ పక్కల ఉన్న బౌండరీలను గుర్తించారు. ఆ భూమిలో ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.కాకతీయ యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో కుమార్ పల్లి, లష్కర్ సింగారం, పలివేల్పుల గ్రామాల పరిధిలోని 673.12 ఎకరాల భూమిని సేకరించారు. కానీ కేయూ క్యాంపస్ చుట్టూ సరైన విధంగా రక్షణ లేని కారణంగా ఆక్రమణలు వెలిశాయి. ముఖ్యంగా కుమార్ పల్లి శివారులోని 229 సర్వే నెంబర్, పలివేల్పుల శివారు 412, 413, 414, లష్కర్ సింగారం శివారు 34 సర్వే నెంబర్ లో కూడా కబ్జాలు జరిగాయనే ఆరోపణలున్నాయిఇదిలా ఉంటే కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబుతో పాటు మరికొంతమంది కుమార్ పల్లి శివారు 229 సర్వే నెంబర్ లోనే ఇళ్లు కట్టుకుని ఉంటున్నారనే ఆరోపణలున్నాయి. దీంతోనే గతంలో వివిధ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టారు. రూ.కోట్లు విలువైన యూనివర్సిటీ భూములను అధికారులే నొక్కేస్తున్నారంటూ నిరసనలు కూడా కొనసాగించారు. ఆ తరువాత అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో ఇదివరకు వీసీతో పాటు ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత ప్రభుత్వ పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తరువాత మరోసారి ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీకి కూడా ఫిర్యాదు చేశారుఅకుట్ ఫిర్యాదుతో పాటు కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణ విజ్ఞప్తి మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కాకతీయ యూనివర్సిటీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజిలెన్స్ సీఐలు రాకేష్, అనిల్ ఆధ్వర్యంలో గత నెల 31వ తేదీన మొదటి దఫా జాయింట్ ఇన్ స్పెక్షన్ నిర్వహించారు. కేయూ అధికారులతో పాటు మున్సిపల్, రెవెన్యూ, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ తదితర శాఖల అధికారులతో కలిసి సర్వే చేపట్టారు.ఇదిలాఉంటే వర్సిటీ భూముల్లో ప్రధానంగా కుమార్ పల్లి శివారు సర్వే నెంబర్ 229 లో కేయూ అధికారి అయిన అశోక్ బాబు ఇల్లు ఉండటంతో ఆఫీసర్లు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ముఖ్యంగా ఇదే సర్వే నెంబర్ పై ఆరోపణలు ఎక్కువగా ఉండటంతో రెండు రోజులుగా అదే ల్యాండ్ లో అధికారులు సర్వే జరుపుతున్నారు. మంగళవారం సర్వే నెంబర్ 229 భూమిని పరిశీలించిన విజిలెన్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కేయూ, మున్సిపల్ అధికారులు.. బుధవారం డీమార్కేషన్ చేపట్టారు. ఈ మేరకు సర్వే నెంబర్ 229లో పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.ఆఫీసర్లు కబ్జాగా గుర్తించిన సర్వే నెంబర్ 229లో చాలా వరకు ఇళ్లు వెలిశాయి. కాగా బుధవారం జాయింట్ ఇన్ స్పెక్షన్ టీమ్ అధికారులు హద్దులు గుర్తించి మార్కింగ్ వేయడంతో అక్కడ ఇల్లు కట్టుకుని ఉంటున్న వారిలో గందరగోళం మొదలైంది. ఇదిలాఉంటే ఓ వైపు సర్వే జరుగుతుండగా.. మరోవైపు కబ్జా ఆరోపణలున్న ఇళ్ల యజమానులకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు నోటీసులు కూడా జారీ చేశారు. దాదాపు 76 మందికి నోటీసులు అందజేశారు. దీంతో అందులో కొంతమంది కోర్టుకు వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలాఉంటే ఇప్పుడిప్పుడే కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణల వ్యవహారం ఓ కొలిక్కి వస్తుండటంతో భూఆక్రమణ దారుల్లో కలవరం మొదలైంది. కాగా కాకతీయ యూనివర్సిటీ చుట్టూ సమగ్ర భూసర్వే నిర్వహించి, అన్యాక్రాంతమైన భూములను కబ్జా చెర నుంచి విడిపించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వర్సిటీ విద్యార్థి సంఘాల నేతలతో పాటు అకుట్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు

## హత్యాచారం కేసులో ఉరిశిక్ష

సంగారెడ్డి: చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హ త్యచేసిన నిందితునికి మరణించే వ రకు ఉరి తీయాలని స్పెషల్ పోక్సో జడ్జి సంచలన తీర్పునిచ్చారు. జి ల్లా ఎస్‌పి రూపేష్ గురువారం ఈ వివరాలను తెలిపారు. బిడిఎల్ భా నూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని చై తన్య కంపెనీలో శంకర్, అతని భా ర్య ఉమాదేవి అనే కూలీలు అదితి నిర్మాణ సంస్థ లేబర్ మేస్త్రీగా ఉన్న చింతకింది శ్రీనివాస్‌రావు అనే వ్య క్తి ఆధ్వర్యంలో పని చేస్తున్నారు. గత సంవత్సరం అక్టోబర్ పదో తే దీన వీరిని కంపెనీలో పనికి పం పగా, వారు తమ ఐదేళ్ల మనుమరాలిని సెక్యూరీటి గార్డు వద్ద ఉంచి వెళ్లారు. సమీపంలోని లేబర్ రూం లో ఉండే బీహార్‌కు చెందిన గఫార్ (56) అనే వ్యక్తి ఆ రోజు పనికి వెళ్లకుండా మద్యం సేవించి తిరుగుతున్నాడు. ఇంతలో అతనికి చిన్నారి పాప కనిపించగా, ఆమెను తనకు తెలిసిన పాపగా చెప్పి, కూల్ డ్రింక్ తాగించి తీసుకొస్తానని చెప్పి సమీపంలోని పత్తి చేనులోకి తీసుకెళ్లా డు. అనంతరం పాపపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయ మం ఎవరికైనా చెబుతుందన్న ఉద్దేశంతో పాపను చంపేశాడు.అక్కడే పాప మృతదేహాన్ని పడేసి, ఏమీ తెలియనట్లుగా కంపెనీ వద్దకు వచ్చాడు. దీంతో తమ మనుమరాలు అదృశ్యంపై పాప కుటుంబీకులు ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్‌ఓ రవీందర్‌రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు పూర్తి చేసిన డిఎస్‌పి పురుషోత్తమ్‌రెడ్డి ఛార్జిషీట్ దాఖలు చేయగా, కేసు పూర్వాపరాలు విన్న స్పెషల్ పోక్సో జడ్జి జయంతి సంచలన తీర్పు నిచ్చారు. నిందితుడు గఫార్‌ను చనిపోయేంత వరకు ఉరి తీయాలని పేర్కొన్నారు. బాధితురాలి రక్త సంబంధీకులకు 10 లక్షల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు.ఈ కేసుపై జిల్లా ఎస్‌పి రూపేష్ ప్రత్యేకంగా దృష్టి సారించి, హైకోర్టుకు వెళ్లి స్పీడ్ ట్రయల్‌కు అనుమతి తీసుకుని, కేవలం 11 నెలల్లో నిందితునికి ఉరిశిక్ష పడేలా చేశారు. ఈ కేసులో నిందితునికి కఠిన శిక్ష పడేందుకు కృషి చేసిన అదనపు ఎస్‌పి సంజీవరావు, అశోక్,అప్పటి ఎస్‌హెచ్‌ఓ రవీందర్‌రెడ్డి, సిఐ పురుషోత్తంరెడ్డి, పిపిలు అనంతరావు కులకర్ణి,కృష్ణ తదితరులును ఎస్‌పి అభినందించారు. 27 సంవత్సరాల తర్వాత జిల్లాలో ఒక నిందితునికి మరణ శిక్ష విధించడం ఇదే తొలిసారి అని తెలిపారు.

# పది అంశాలపై పోరాటాలు...

హైదరాబాద్, సెప్టెంబర్ 12, పది అంశాల అజెండాతో బీజేఎల్పీ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గొడెం నగేష్ హాజరయ్యారు. అలాగే, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్, రామారావు పటేల్, రాకేష్ రెడ్డి, దన్ పాల్ సూర్యనారాయణ గుప్త పాల్గొన్నారు. బీజేపీలో గ్రూప్ తగాదాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. సమావేశంలో కీలక విషయాలపై చర్చించినట్టు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ది అంశాల అజెండాతో సమావేశం నిర్వహించామని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కొత్త రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.



విమోచన దినోత్సవం నిర్వహించాలని సీఎంకు లేఖ రాయాలని డిసైడ్ చేశామని, రుణమాఫీ కాక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. అందరికీ రుణమాఫీ చేసి రైతు భరోసా అమలు చేయాలని చెప్పారు. రైతు సమస్యలపై ఈ నెల 20న దీక్ష చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం వరద సహాయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రుల మధ్య సఖ్యత లేదని, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. అలాగే బీజేపీ మెంబర్షిప్ డ్రైవ్‌పై చర్చించామని, ఎండోమెంట్ భూములు తిరిగి అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డు బిల్లుపై తప్పుడు ప్రచారం చేస్తున్న దానిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు ఏలేటి.బీజేఎల్పీ సమావేశం సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ, 2003 గుజరాత్‌లో మోదీ ముఖ్యమంత్రిగా డీమాల్యూషన్ డ్రైవ్ జరిగిందన్నారు. అక్కడ ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లి అమలు చేశారని గుర్తు చేశారు. కులం, మతం, ఉన్నోడు, లేనోడు అని లెక్కలు వేయకుండా నిర్వహించారన్నారు. ఆ డ్రైవ్‌తో గుజరాత్‌లో మోదీ సక్సెస్ అయ్యారని, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారని వివరించారు. అయితే, తెలంగాణలో హైడ్రా ప్రణాళిక ఎంటి? ముఖ్యమంత్రి ఏం చేయాలని అనుకుంటున్నారని అడిగారు అరవింద్. పాతబస్తీకి వెళ్లడానికి ప్యాంట్లు తడుస్తున్నాయా, రెండు రోజులకు ఒకసారి హైడ్రా పద్ధతులు మారుతున్నాయని మండిపడ్డారు. సెలెక్టెడ్ కాదు, సెక్యులర్ పద్ధతిగా ముందుకు వెళ్లాలని సూచించారు. చెరువులు కాపాడటం తప్పు కాదు కానీ, హుస్సేన్ సాగర్ నలు వైపులా నిర్మాణాలు ఉన్నాయి వాటిని కూడా కూలుస్తారా? అని ప్రశ్నించారు.

అక్షర విజేత

# అక్రమంగా నిల్వచేసిన 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకునూరు గ్రామంలో భూక్యా భూగులు తండ్రి గుండెయ్య నివాసం పుట్టగూడెం, రాజుపేట మండలం, జిల్లా యాదాద్రి భువనగిరి అతను ఆకునూరు గ్రామంలో బొగ్గు తిరుపతి ఇంటిలో అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం దాచిపెట్టినాడని నమ్మదగిన సమాచారం పై బుధవారం రోజు రాత్రి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు సంయుక్తంగా వెళ్లి 18 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్నారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



# తిమ్మాయి చెరువును అక్రమించిన సాయి ప్రియ వెంచర్

**తిమ్మాయి చెరువును కాపాడాలని**

**అధికారులను వేడుకుంటున్న గ్రామస్తులు**

**కబ్జా కొరల్లో తిమ్మాయి చెరువు**

**తిమ్మాయి చెరువు పై రియాల్టర్ల కన్ను**

**చెరువులోకి వచ్చే వాగులను మట్టితో పూడ్చిన వైనం**

**ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా వెంచర్ నిర్మాణం**



**అక్షర విజేత మహేశ్వరం** ఎన్నో సంవత్సరాల క్రితం వందల వేల చెరువులో కుంటలు ఉండేవి భారీ వర్షాలు పడినప్పుడు అవి నిండి రైతులకు గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేది ప్రజలు రైతులు ఎంతగానో సంతోషించేది కానీ నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు చెరువులను కబ్జా చేస్తూ కనిపించకుండా అక్కడ భారీగా నిర్మాణాలు చేపడుతూ భవిష్యత్తు తరాలకు చెరువుల కుంటలు లేకుండా చేస్తున్నారు. చాలా వరకు ప్రజలు రైతులు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇటీవల హైడ్రా రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొత్త ఉత్సవం వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం చెరువుల కుంటలు నాళాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ఆక్రమిస్తే హైడ్రా వచ్చి నీలమట్టం చేస్తుండడంతో ప్రజలకు మరింత నమ్మకం కలిగింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 144 తిమ్మాయి చెరువు, మక్త చెరువు రెవెన్యూ రికార్డుల ప్రకారం 34.05 ఎకరాలు తిమ్మాయి తెరువు ఉంది. చెరువు పక్కనే సాయి ప్రియా వెంచర్ ఉంది సర్వేనెంబర్ (145, 146, 147, 148, 149) సర్వే నెంబర్లు సాయి ప్రియ వెంచర్ నిర్మాణం చేశారు. వెంచర్ నిర్మాణం చేసే క్రమంలో చెరువులోకి వచ్చే వాగులను మట్టితో పూడ్చి చెరువులకి కాలువ నీరు రాకుండా చేశారు. శీఖం భూమిలో సాయి ప్రియా నిర్వాహకులు ప్రహరి కూడా నిర్మించారు. ఎఫ్ టి ఎల్ పరిధిలోనే వెంచర్ నిర్మాణం చేపట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తక్షణమే హైడ్రా జోక్యం చేసుకొని తిమ్మాయి చెరువుని కాపాడాలి గ్రామస్తులు వేడుకుంటున్నారు. చెరువు, పంట పొలాలకు వెళ్లకుండా వెంచర్ నిర్వాహకులు దారి ఇవ్వకుండా ప్రహరి గోడ నిర్మించాలని స్థానిక రైతులు తెలిపారు. తక్షణమే రెవెన్యూ అగ్రికల్చర్ అధికారులు వెంచర్నిర్వాకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఏలాంటి నియమ నిబంధనలు పాటించకుండా హెచ్ఎండి లేఅవుట్ చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**మహేశ్వరం ఎమ్మార్వో సైదులు**

తిమ్మాయి చెరువు కబ్జా జరిగిన విషయం ఎమ్మార్వో ను వివరణ అడగగా స్పందించిన ఎమ్మార్వో సైదులు చెరువుల కుంటలు కాల్వలను అక్రమ నిర్మాణాలు చేసినా కబ్జా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు తిమ్మాయి చెరువు విషయం తమ దృష్టికి వచ్చిందని రెవెన్యూ అగ్రికల్చర్ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి విచారణ జరిపి సాయి ప్రియ వెంచర్ కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో సైదులు హెచ్చరించారు.






# అయ్యా జిల్లా కలెక్టర్ చదువుకోలేము, పాఠశాల బంద్ చేసి వెళ్లిపోయిన విద్యార్థులు...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ ఆదర్శ పాఠశాల పక్కన ఉన్న కోళ్ల ఫారం దుర్వాసనతో విద్యార్థులకు సమస్య నెలకొంది. గురువారం నాడు విద్యార్థులే విద్యాకారులకు వినతి పత్రం రాసి విద్యార్థులు పాఠశాలను స్వచ్ఛందంగా బందు చేసి పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్లి పోయారు. ఆదర్శ పాఠశాలలో సుమారుగా 540 మంది విద్యార్థులు చదువుకున్నటువంటి పాఠశాలలో పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో యొక్క యజమానులు కోళ్ల ఫారం ఏర్పాటు చేసి ఉంచడం జరిగినది. దీనివల్ల విద్యార్థులు దుర్వాసనతోటి విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం పాలై వాంతులు, విరోచనాలు గురవుతున్నారని తక్షణమే కోళ్లఫారాన్ని తొలగించి. విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే విద్యార్థుల సమస్య స్పందించి పరిష్కారం చేయమని విద్యార్థులు కోరారు. పక్కన ఉన్న ఆదర్శ బాలికల హాస్టల్ విద్యార్థులు హాస్టల్ లో ఉన్న అన్నం తినలేక, హాస్టల్లో ఉండలేక ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల ఈ సందర్భంగా మాట్లాడుతూ, మా సమస్యను పరిష్కారం చేస్తేనే మేము పాఠశాలకు వస్తాము



అన్నారు. జిల్లా కలెక్టర్ విద్యా అధికారులు విద్యార్థులు సమస్యలు వెంటనే పరిష్కారం చేయమని విద్యార్థులు తెలియజేయడం జరిగినది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ వివరణ పాఠశాలలో సమస్య ఉందని పై అధికారులకు తెలియజేయడం. ఆర్టీవో, ఎంపీడీవో, ఎంఈఓ స్థానిక ఎమ్మెల్యే కూడా సమస్య గురించి తెలియజేయడం జరిగింది.

# ఖైరతాబాద్ మహాగణపతి దగ్గర సిద్దిపేట బ్యూరో కు ఘన స్వాగతం



**అక్షర విజేత, కొమురవెల్లి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన మహాగణపతి ఖైరతాబాద్ 70 అడుగుల మహాగణపతిని దగ్గర సిద్దిపేట బ్యూరో కు ఘన స్వాగతం పలికి గణపతి దగ్గర జిల్లా వెంకటేశం కు సన్మానం చేయడం జరిగింది. ఖైరతాబాద్ మహాగణపతి ట్రస్ట్ వెంకటేశంకి వారి కుటుంబ సభ్యులు అందరికీ ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి మహాగణపతి ప్రసాదం అందజేయడం జరిగినది. వెంకటేశం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకోవడం ఎంతో సంతోషకరం అని అన్నారు ఆ పార్వతి తనయుడు మొదటి పూజ అందుకున్నటువంటి ఆ మహాగణపతి దర్శించుకోవడం ఎంతో సంతోషకరమైన అన్నారు. ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ మరియు ఆంధ్ర మహారాష్ట్ర తమిళనాడు పలు రాష్ట్రాల నుండి, దేశాల నుండి కూడా వచ్చి వినాయకుని దర్శించుకుంటున్నారు. విఘ్నానాన్ని పోయి సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులందరూ కోరుకుంటున్నారు. మరి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారు.

# రోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్సీకి వినతి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ లోని ఎమ్మెల్సీ దండ విఠల్ నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో అనేక చోట్ల వర్షాలతో రోడ్లు చెడిపోయాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో రోడ్లు మంజూరుకు కృషి చేస్తానని తెలిపినట్లుగా వారు తెలిపారు. కార్యక్రమంలో అర్షద్ హుస్సేన్, పెంటయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న గణేశ్ ఉత్సవ కమిటీలతో ప్రత్యేక సమావేశం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ లోని సంతోష్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 14న గణేశ్ ఉత్సవ కమిటీలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు. పట్టణానికి చెందిన గణేశ్ కమిటీ సభ్యులు ఈ నెల 14 ఉదయం 11 గంటలకు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.



# ఈటల రాజేందర్ చేతుల మీదుగా సభ్యత్వం స్వీకరించిన అన్నెపర్తి యాదగిరి.

అక్షర విజేత, చండూరు : భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు



కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా నల్లగొండ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెపర్తి యాదగిరి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు చేసి ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, వేముల పవన్, గందూరి మల్లేష్, ఎస్సీ మోర్చా మున్సిపల్ అధ్యక్షులు ఇరిగి కుమార్ పాల్గొన్నారు.

# కోటి లలిత సహస్రనామం లో మహిళలు

వెంకటేశ్వర దేవాలయం చారకొండ లో

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండల కేంద్రంలోని



వెంకటేశ్వర ఆధ్వర్యంలో కోటి లలితా సహస్రనామం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చారకొండ ఆర్యవైశ్య మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో లలిత సహస్రనామం నామకరణం చేశారు.ఈ దైవ కార్యక్రమంలో దామర్ల విజయలక్ష్మి,తోటసంతు,వీరబొమ్మ అనిత,జూలూరి దివ్య,పావని, ఏలే మహేశ్వరి,వనిజా,గీత,దామర్ల శివలీల,స్వాతి, హరిత పాల్గొన్నారు.

# అంజన్న సేవలో సినీనటుడు రాజీవ్ కనకాల

అక్షర విజేత మల్యాల కొండగట్టుతెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని గురువారం తెలుగు సినీనటుడు రాజీవ్ కనకాల దర్శించుకున్నారు.ఆలయ అధికారులు స్వాగతం ఆహ్వానించారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహరానాథ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఉన్నారు.



# 17 న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : ఈనెల 17 న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్ల పై గురువారం అయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 న జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామపంచాయతీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీ లలో జాతీయ పతాకాన్ని ఎగుర వేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 17 వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, పోలీసు గౌరవ వందనం తో పాటు జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవానికి పోలీస్ పరేడ్ మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాలకు విద్యార్థులతో పాటు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, జిల్లా కేంద్రంలోని అన్ని కార్యాలయాల ఉద్యోగులందరూ హాజరుకావాలని ఆదేశించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీఈవో, డిపిఆర్ఓ లను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుక ఆహ్వాన పత్రికలను ప్రజా ప్రతినిధులు ,ముఖ్యులు, అధికారులందరికీ ముందే అందజేయాలని, జాతీయ పతాకావిష్కరణ తర్వాత ముఖ్య అతిథి



జిల్లా ప్రజలకు ఇచ్చే సందేశాన్ని తయారు చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే వారందరికీ సీటింగ్ ఏర్పాట్ల తో పాటు, తాగునీరు, టెంట్లు, శానిటేషన్, ఇతర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజాపాలన దినోత్సవ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో పాటు, పోలీసు గౌరవ వందనం తో పాటు బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒకరిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి చేసే ఏర్పాట్లపై మాట్లాడారు. అంతే కాకుండా ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోషణ మాసం.. ఆరోగ్య రక్షనే లక్ష్యం.

సిడిపిఓ పద్మలత..

అక్షర విజేత,పెద్ద శంకరంపేట్ :మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇందుకోసం ఏటా పోషణ అభియాన్ పేరిట మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అల్లాదుర్గ ప్రాజెక్టు సిడిపిఓ పద్మలత అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాస కార్యక్రమంలో పాల్గొని గర్భిని బాలింతల నిర్దేశించి మాట్లాడారు.. సెప్టెంబర్ మొదటివారం నుంచి చివరి వారం వరకు ఈ పోషణ కార్యక్రమం కొనసాగుతుందని గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలలో వివరిస్తారని తెలిపారు.. ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన్న సీమంతాలు అక్షరాభ్యాసం గర్భిణీ నమోదు నమోదు



పాటు వైద్య శిబిరాలు నిర్వహించి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.. సూపర్వైజర్ పుష్పలత.. ఐసిడిఎస్ సిబ్బంది వెంకట్.. అన్నారం అంగన్వాడీ టీచర్ విజయనిర్మల గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య శాఖ పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

-వైద్యుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని డీఎంహెచ్ఓకు ఆదేశం

-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వైద్యారోగ్య శాఖ పనితీరును మరింతగా పటిష్టపర్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. మోపాల్ మండలం ముదక్ పల్లిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను, ఔషధాలు నిలువ ఉంచిన స్టోర్ రూమ్, రోగుల ఇన్ పేషంట్ వార్డు, ల్యాబ్ తదితర వాటిని సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీయగా, పలువురు అందుబాటులో లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముదక్ పల్లి పీ.హెచ్.సీ పరిధిలో డెంగ్యూ కేసులు నమోదవుతుండటాన్ని గమనించి, అందుకు గల కారణాలు ఏమిటని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా





వ్యాప్తంగా గల అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రతిరోజూ ఉదయం వేళలోనే అటెండెన్స్ ను పర్యవేక్షించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖలో స్పష్టమైన మార్పు కనిపించాలని, క్షేత్ర స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును గాడిలో పెట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ఆసుపత్రులు, పీ.హెచ్.సీల వైద్యులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకిత భావంతో వైద్యసేవలు అందించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ఎక్కడైనా పీ.హెచ్.సీలో వైద్యాధికారి సెలవులో ఉంటే, ఇతర ఆసుపత్రుల నుండి ప్రత్యామ్నాయంగా వైద్యులను సర్దుబాటు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదని అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. పాము కాటు, కుక్కకాటు మందులతో పాటు అన్ని అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని హితవు పలికారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# నేటి ఓటమి రేపటి విజయానికి నాంది

### క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

### విజేతలకు బహుమతులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అక్షరవిజేత,పాపన్నపేటనేటి ఓటమి రేవటి విజయానికి నాంది అని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం జరిగిన ఎసీఎఫ్ క్రీడల బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు ఆటల్లో ఓడిన విద్యార్థులు పట్టు వదలకుండా విజయం కోసం కృషి చేయాలని,ఎప్పుడు కూడా తమ లక్ష్యాన్ని మధ్యలో విడిచిపెట్ట వద్దని సూచించారు. నిరంతర శ్రమతో సమాంతర రేఖలను కూడా కలుపొచ్చని చెప్పారు. క్రీడలు మానసికోల్లసానికి దోహదపడతాయి అన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు అర్కెల గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో వడ్డించారు. మాజీ కాంగ్రెస్ నాయకులు రాజు,రాజశేఖర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ రెడ్డి, విక్కి,వినోద, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంతప్ప,ఆకుల శ్రీను, ఆవుల గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గౌస్,డీలర్ శ్రీను, నరేందర్ గౌడ్,నిరలాక్షప్ప, రాంరెడ్డి, హెచ్ఎం మహేశ్వర్,టీచర్లు నాగరాజు,అంజాగౌడ్,వీఇటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని అరికట్టాలి

### -సీపీ కల్మేశ్వర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని పలు ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం విపరీతంగా పెరిగిపోయిందని, దీని ఫలితంగా సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ముప్పు వాటిల్లుతుందని, దీన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని పోలీస్ కమీషనర్ కల్వేశ్వర్ ఒక ప్రకనటలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత, అసభ్యకరమైన ప్రవర్తనను, ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయని అన్నారు. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు చికాకు, ఆటంకము కలిగించి ప్రజాప్రశాంతతకు దారితీస్తుందని తెలిపారు. ఇటువంటి వికృత, అసభ్య ప్రవర్తన వలన పౌరులలో ముఖ్యంగా మహిళలు, పిల్లలలో భయాందోళన భావాన్ని కలిగిస్తుందన్నారు. దీని ఫలితంగా కమీషనరేటు వీదుల్లో వారి స్వేచ్ఛా సంచారాన్ని నిరోధించడం ద్వారా ప్రజల భద్రతపై పెద్ద మొత్తంలో ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, మానవ ప్రాణాలకు భద్రత, భద్రతకు గల ప్రమాదాన్ని నివారించడానికి లేదా ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించకుండా నిరోధించడానికి ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవడం అవసరమని భావించబడుతుందన్నారు. పైన పేర్కొన్న వాటిని పరిగణంలోనికి తీసుకొని, అండర్ సెక్షన్ 22(1) (డి) హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఎఫ్ ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్వేశ్వర్ సింగెనవర్ ఆదేశించారు. నిజామాబాద్ కమీషనరేట్ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేసారు. ఇట్టి ఉత్తర్వులు ఈ నెల 11 నుంచి 30 వరకు వరకు అమల్లో ఉంటుందన్నారు. (ఈ రెండు రోజులు కలుపుకొని) ఇట్టి ఉత్తర్వులను ఉల్లంఘించి నట్లయితే వారిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ 1348 ఫాస్లీ లోని సెక్షన్ అండ్ (76) ప్రకారం శిక్షకు అర్హులవుతారని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినరజక ఐక్యవేదిక



అక్షర విజేత, ఆర్మూర్ : హైదరాబాద్ లోని కోఠి మహళ యునివర్సిటికి చాకలి ఐలమ్మ పెడతమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనడం పట్ల రజక ఐక్య వేదిక జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మీర శ్రావణ్ కుమార్ కృతజ్ఞ్యతలు తెలిపారు. గురువారం ఆర్మూర్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకల సందర్భంగా సభలో సీఎం రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ యొక్క ధీరత్వాన్ని, తన ధైర్యాన్ని గుర్తు చేసుకుంటూ, చాకలి ఐలమ్మ లాగే ప్రతి ఒక్క మహిళ ధైర్యంతో పోరాడాలని, స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగాలని రాష్ట్రమహిళలకు పిలుపునిచ్చారు. కోటి మహిళ యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెడుతున్నట్లు ప్రకటించడంపై రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా రజక బిడ్డలందరూ, రజక కుల సంఘాలు, యువజన సంఘాలు సీఎం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రజక ఐక్యవేదిక నిజామాబాద్ రజక సంఘం పెద్దలు, కుల సంఘాల సభ్యుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండ చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతకి మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా రజక సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు సీఎంకు తెలియచేస్తున్నారని ఆయన అన్నారు. ఐలమ్మ కుటుంబ సభ్యులకు ప్రభుత్వంలో భాగస్వాములుగా కల్పించడం పట్ల, సేవ చేసేందుకు శ్వేత ను మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. రేవంత్ రెడ్డి భావించడం కూడా చాలా సంతోషంగా ఉందన్నారు. చాకలి ఐలమ్మ కుటుంబానికి తోపాటు యావత్ రజక జాతికి కూడా ఒక గొప్ప గౌరవం దక్కిందని అన్నారు. రజక సంఘాన్ని గుర్తించిన, చాకలి ఐలమ్మ వారసురాలికి మహిళకమిషన్ సభ్యురాలుగా నియమించడం పట్ల, రజక సంఘం సభ్యుల పట్ల సీఎం కు ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమైందన్నారు. ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి రజకులకు అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పారే తప్ప చేసిందేమీ లేదని అన్నారు. రజక సంఘం సభ్యులను గుర్తించడం పట్ల ఆయన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సీసీ రోడ్డు, పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండలం మణిక్యమ్మ గూడ గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు,ట్రైబల్ వెల్ఫేర్ నిధులు ద్వారా మంజూరైన సీసీ రోడ్డు,నిర్మాణం వ్యయం 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, ,తో మణిక్యమ్మ గూడ వసూలు మాట్లాడుతూ ఊర్లో గత కొంత కాలంగా విపరీతంగా నీటిసమస్య ఉందన్నారు,కొంతమంది రైతుబందు రావడం లేదు రుణమాఫీ కాలేదని.కేసీఆర్, ఉన్నప్పుడు మమ్మల్ని అన్నివిధాల అదుకున్నాడని సబితా ఇంద్రారెడ్డి, కి విన్నవించుకున్నారు.మణిక్యమ్మ గూడ గ్రామస్తులే కాదు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పడుతున్న బాధలు చూసి సబితా ఇంద్రారెడ్డి, చలించిపోయారు.ఇంకా నాలుగు సంవత్సరాలు ఈ బాధలు తప్పవు ఏంచేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో అన్నదానం

అక్షరవిజేత,పాపన్నపేటమండల కేంద్రమైన పాపన్నపేటలో పాత పోస్ట్ ఆఫీస్ గణేష్ ఉత్సవ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి అన్నదానాన్ని స్వీకరించారు. దాత



రాజు చౌదరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత శ్రీకాంత్,హనుమాన్ యూత్ సభ్యులు శ్రీరాం దుర్గయ్య, యాదయ్య, బేతయ్య,శివగౌడ్,విష్ణు,అజయ్,ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన పగడాల ఆంజనేయులు



అక్షరవిజేత,చారకొండ:గోకారం గ్రామానికి చెందిన సిరిగిరి హనుమంతు టీవలఅనారోగ్యంతో మరణించారు. గురువారం బిఆర్ఎస్ చారకొండ మండల ప్రధాన కార్యదర్శి గోకారం పగడాల ఆంజనేయులు,హనుమంతు కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.హనుమంతు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పరశురాములు, నాయకులు ఎండి రషీద్,గజ్జె శ్రీను, గోలిలక్ష్మారెడ్డి,అల్లాజి,సాయి,రవి,వెంకటయ్య,పగడాల వెంకటయ్య,రమేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి కన్నుమూత..



అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరోచీఫ్
సిపిఎం అగ్రనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరి తిత్తులలో ఇన్ పెక్షన్ తో గత నెల 19 నుండి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న సీతారాం ఏచూరి పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. దీంతో దేశ వ్యాప్తంగా ఆయన మృతితో కమ్యూనిస్టు వర్గాలలో తీవ్ర విషాదం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారు. 1992 నుండి ఆయన సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులుగా పని చేస్తున్నారు..2005 నుండి 2017 వరకు పార్లమెంటులో రాజ్యసభ సభ్యులుగా సేవలందించారు. ఆయన అకాల మృతి పట్ల ఉమ్మడి జిల్లా సిపిఐ, సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## పాలెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్



మండలంలోని పాలెం గ్రామంలో బనపురం కిట్టయ్య బాధితకుటుంబానికి రెండు లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, బద్దం ప్రవీణ్, మాజీ వార్డ్ మెంబర్ రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగరంపల్లి సాయన్న, రాజన్న, మైనార్టీ నాయకులు మునీర్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజన్నను దర్శించుకున్న అంబర్ పెట్ ఎమ్మెల్యే



**అక్షర విజేత మల్యాల కొండగట్టు** అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వేంకటేశ్వర్లు గురువారంతెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహా మండపం లో శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహారానాథ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్,అర్చకులు ఆలయ సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించండి

**అక్షర విజేత: చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిట్టంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రమేశ్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం మండలంలో స్థలం కేటాయించిందని, కొన్ని అనివార్య కారణాలతో పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అదే స్థలాన్ని జర్నలిస్టులకు త్వరగా కేటాయించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుర్ర పర్శరాములు,కొంకట బాలయ్య,చిట్టంపల్లి శ్రీనివాస్,ఎనగందుల రవీందర్, రాకం కరుణాకర్, పత్తేం రమేష్,తాళ్ల నరేష్, గుడికందుల దేవదాసు,వేల్పుల క్రాంతి కుమార్,బొల్లబత్తిని మహేష్,బోయిని సంపత్,ముంజ శ్రీకాంత్, అకుల రాజు,మారుపాక రమేష్, చంచల తిరుపతి, పిట్టల తిరుపతి,రవీందర్ గౌడ్‌పాల్గొన్నారు.



# ఈ నెలాఖరు లోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి.

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** కస్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్ ) లక్ష్యాన్ని ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని, లక్ష్యాన్ని సాధించేందుకు సెలవు దినాలలో సైతం పనిచేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులను కోరారు. గురువారం అయన తన చాంబర్లో 2023- 24 కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సీఎంఆర్ ) పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, ఎఫ్ సీ ఐ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 -24 ఖరీఫ్, రబీ కి సంబంధించిన సీఎంఆర్ ను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెలాఖరు వరకు గడువు విధించిందని, అయితే గడువు చేరుకునేందుకు 18 రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఈ వారం, వచ్చేవారం సెలవులు ఉన్నందున సెలవు రోజుల్లో సైతం మిల్లర్లు, సిబ్బంది పనిచేసి సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ముఖ్యంగా 2013 ఖరీఫ్ సీఎంఆర్ ఏ ఒక్క రేక్ పెండింగ్ లో లేకుండా ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని, రబీ సీఎంఆర్ ను 30 వ తేదీ లోగా చెల్లించాలని కోరారు. ఇందుకు



పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది, మిల్లర్లు సమన్వయం చేసుకొని సీఎంఆర్ చెల్లింపును పూర్తి చేశాలా చూడాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది సీఎంఆర్ సాధనలో భాగంగా నిరంతరం రైస్ మిల్లుల ను తనిఖీ చేసి లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , ఎఫ్ సీ ఐ మేనేజర్ రఘుపతి, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు హనుమంతు, కార్యదర్శులు, రైస్ మిల్లర్లు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతు భరోసా బీమా చెక్కుల పంపిణీ

**అక్షర విజేత: చిగురుమామిడి**కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపని హుస్నాబాద్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలోని చిగురు మామిడి,కోహెడ, హుస్నాబాద్,అక్కన్నపేట్ మండలాలలోని కరీంనగర్ డెయిరీ పాడి రైతులు మృతి చెందిన మృతుల కుటుంబాలకు 50 వేల చొప్పున,43 మంది పాడి రైతులకు భీమా చెక్కులను కరీంనగర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి బుధవారం హుస్నాబాద్ లోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతు భరోసా బీమా పథకంలో,పాల ఉత్పత్తిదారులు మరణిస్తే అతని కుటుంబానికి డెయిరీ రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు, ఈ సందర్బంగా 43 మంది పాడి రైతుల కుటుంబాలకు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. వారి వెంట కరీంనగర్



డెయిరీ బోర్డు డైరెక్టర్లు, నారాయణరెడ్డి,రవి, ప్రభాకర్ రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎం.సి.సి. మేనేజర్లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతపూల నాగయ్య, రూట్ సూపర్వైజర్లు,వివిధ గ్రామాల డెయిరీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దాడులు ఖండించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గత పది సంవత్సరాలలో ఎన్నడూ చూడని విధంగా కొత్త పద్ధతులను, అలవాట్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని, పట్టపగలే ఒక శాసనసభ్యుడి పై దాడి జరిగితే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటని, ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేదని, పాడి కౌశిక్ రెడ్డిని ఇంట్లో బంధించడం ఎంటని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీ వారికి ఒక న్యాయం ప్రతిపక్ష పార్టీ వారికి మరొక న్యాయమా? కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్టాన్ని భ్రష్టు పట్టిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ప్రశ్నించిన వారిపై దాడులు చేయడానికి ముందున్నారని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ వారు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఒక ఎమ్మెల్యే పై దాడి జరగడం చూస్తుంటే లా అండ్ ఆర్డర్ ఎలాంటి



పరిస్థితిలో ఉందో అర్థమవుతుందని. ప్రతిపక్ష పార్టీ ఎమ్మేల్యే ని ఇంట్లో బంధించి అధికార పార్టీ వారిని ఎలా అనుమతిస్తారని, అధికార పార్టీ వారికి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీ వారికి మరొక న్యాయమా అంటూ ప్రశ్నించారు. దాడి చేసిన వారిపై వెంటనే కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి. సత్యవరపు సంపూర్ణ. తదితరులు పాల్గొన్నారు,

# పేటలో లక్షల రూపాయల హరితహారం హరీ

**పోస్ట్ ఆఫీస్ రోడ్ లో చెట్లను నరికింది ఎవరు?**

**పంచాయతీ అధికారులు ఏం చేస్తున్నట్లు?**

**నీడనిచ్చే చెట్లను నరకడం ఏంటంటూ ప్రజలు ఆవేదన!**

**తగు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు!**

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లని పెంచాలి, ప్రకృతిని కాపాడాలని కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే, చెట్లను పెంచడం మాట దేవుడెరుగు కానీ ఎంతో ఆహ్లాదాన్ని పంచే చెట్లను దేనికి ఆటంకం లేకపోయినప్పటికీ కొందరు నరికి వేతకు పాల్పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో పోస్ట్ ఆఫీస్ రోడ్ లో పోస్ట్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు వెంబడి కానుగ చెట్లు ఎంతో ఆహ్లాదాన్ని పంచుతూ పోస్ట్ ఆఫీస్ కు వచ్చిపోయే వారికి నీడనిచ్చే చెట్లుగా ఎంతో పేరు గాంచాయి. కానీ అటువంటి చెట్లను నిర్దాక్షిణ్యంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నరికి వేయడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. ఎంతో చక్కని నీడనిచ్చే కానుగ చెట్లు ఎవరికి ఆటంకం లేకపోయినా కావాలనే దురుద్దేశంతో నరికి వేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డు వెంబడి చెట్లు ఇంటి పరిసరాలకు అడ్డువస్తే అటువైపుగా ఉన్న కొమ్మలు మాత్రం నరికే వారు. అందువల్ల చెట్టుకి ఇబ్బంది ఉండేది కాదు. కానీ ఏ ఉద్దేశంతో నరికి వేశారో కానీ ఇది మాత్రం చాలా దారుణమైన పరిస్థితి అంటూ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా రోడ్డు వెంబడి చెట్లు నరకాలంటే గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, ఎటువంటి అనుమతులు లేకుండానే చెట్లను నరికి వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని రోడ్డు వెంబడి కానుగ చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ప్రజలు కోరుతున్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఇదేం ప్రజాస్వామ్యం ఇదేం ప్రజా పాలన

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**



**అక్షర విజేత గజ్వేల్ :** ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం అని బిఆర్ఎస్ పార్టీ జగదేవపూర్ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. గురువారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి నివాసం పైన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు మరియు కాంగ్రెస్ గుండాలు వారిపై దాడి చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు.రాళ్లు, గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నది సుస్పష్టం. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైంది. పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.పట్టపగలు రచ ప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

# ఐలమ్మకు గౌరవం దక్కడం అభినందనీయం..

**రజక సంఘం ఉప అధ్యక్షులు ఆంజనేయులు**



**అక్షర విజేత గజ్వేల్:**కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శుభ సూచికమని ఐలమ్మకు గౌరవం దక్కడం అభినందనీయమని రజక సంఘం మండల ఉప అధ్యక్షులు రాచకొండ ఆంజనేయులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.జగదేవపూర్ మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల రజక సంఘం ఉప అధ్యక్షులు రాచకొండ ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణికమన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని సూచించారు. చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఐలమ్మ కుటుంబ సభ్యులను ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఇలాంటి వీర వనితను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న ప్రభుత్వ పన్నుల విభాగపు చైర్మన్ గా నియమించడం సంతోషకరమైన విషయం అన్నారు.ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ప్రజలు మేధావులు, కళాకారులు రజక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై మండలాల వారీగా వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నమోదైన డెంగ్యూ కేసులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు జాగ్రత్తలు, పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది హాజరు, అందుబాటులో ఉన్న మందులు, వ్యాధుల నియంత్రణకు ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై మండలాల వారీగా ఎంపీడీవోలు, వైద్యాధికారులతో సమీక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ పనితీరును మరింతగా పటిష్టపర్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రోజూ వారిగా నమోదవుతున్న సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. వ్యాధుల నియంత్రణకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పంచాయతీ, అంగన్వాడి, ఆశ, వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా వంటి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ఆస్పత్రుల వారిగా వైద్యుల హాజరు, పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఆసుపత్రులలోని ఆయా విభాగాలు, ఔషధాల నిలువ, స్టోర్ రూమ్, రోగుల ఇన్ పేషంట్ వార్డు, ల్యాబ్ తదితర నమోదు రిజిస్టర్ లను నిరంతరం పరిశీలించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, హాస్టలను ఎంపీడీవోలు, మండల వైద్యాధికారులు నిరంతరం సందర్శించి, వ్యాధుల నియంత్రణ పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించి రక్తహీనత లోపాన్ని నివారించేందుకు గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అంకితభావంతో సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు, వైద్యులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, ఏరియా ఆసుపత్రి సూపరెంట్ సునీల్ కుమార్, నిర్మల్, బైంసా మున్సిపల్ కమిషనర్లు రాజు, రాజేష్ కుమార్, పంచాయతీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కల్లెడ రామకృష్ణ కుటుంబానికి 41 వేలు, అదే గ్రామానికి చెందిన మునిగే సాయికుమార్ కుటుంబానికి 51 వేల రుపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మండల యువజన సంఘం సభ్యులు మారోడి సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం రాజశేఖర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద బాధిత కుటుంబాలకు నిధుల మంజూరుకు కృషి చేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# దొనకల్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**అక్కడ విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్



మండలంలోని దోనకల్ గ్రామంలో పాలెం రాజారెడ్డి కుటుంబానికి 56వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, దొనకల్ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు నరసయ్య, దొనకల్ గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుంకేట్ లో చెక్కులు పంపిణీ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో కోమన్ పల్లి లక్ష్మన్న బాధిత కుటుంబానికి 11వేలు, అదే గ్రామానికి చెందిన



బాలయ్య బాధిత కుటుంబానికి 31వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారోడి సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, ఎస్టి సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదీర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్, సాయి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి లు ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం కింద బాధితులకు నిధులు మంజూరయ్యేలా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక చొరవతీసుకుని మంజూరు చేయించాలని వారు కొనియాడారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు, అన్నదానం

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్



మండలంలోని సుంకేట్ గ్రామంలో పటేల్స్ యూత్ గణేష్ మండలి యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ వినాయక ప్రతిమను ప్రతిష్టించి, రంగురంగుల విద్యుత్ దీపాలతో, వివిధ అలంకరణలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ప్రతిరోజు భక్తులు విచ్చేసి వినాయకునికి హారతులుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు పూజలు నిర్వహించుకునే విధంగా యూత్ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. గురువారం సుంకేట్ గ్రామంలో పటేల్స్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన సేవలో సుంకేట్ గ్రామ పటేల్స్ యూత్ గణేష్ మండలి అధ్యక్షులు అలిశెట్టి నాగరాజు, కోశాధికారి అలిశెట్టి సంజీవ్, సభ్యులు గణేష్, శ్రీకాంత్, భూమేష్, నరేష్, రాజేష్, సురేష్, ప్రశాంత్, మోహన్, సుమన్ పలువురు సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## నూతన పి ఆర్ టి యు అధ్యక్షునికి ఘన సన్మానం



**అక్షర విజేత గజ్వేల్** :మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు పి ఆర్ టి యు నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మర్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ మండల మీసేవ నిర్వాహకులు సతీష్ శుభాభినందనలు తెలియజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం పి ఆర్ టి యు నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మర్కుక్ మండలం కొత్త మండలం అయినప్పటికీ ఉపాధ్యాయులు కలిసికట్టుగా ఉన్నామని విద్యార్థులకు విద్య బోధించడం, విద్యా సమస్యల పట్ల కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. రాబోవు రోజుల్లో మర్కుక్ మండల విద్యార్థుల ను ఉపాధ్యాయులందరం కలిసి జిల్లాలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మరియు ఇతర ఉపాధ్యాయులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్** :- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైబరాబాద్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపల్ పరిధి గండిమైసమ్మలోని జ్యోతి రావ్ పూలే క్రికెట్ స్టేడియంలో దుండిగల్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రండ్లీ పోలీసింగ్ లో భాగంగా క్రికెట్ టార్నమెంట్ నిర్వహించారు. ఈ టార్నమెంట్ లో 12 జట్లు పాల్గొన్నాయి. ఈ టార్నమెంట్ లో భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ టీమ్ విజయం సాధించగా.. గండిమైసమ్మ జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్రండ్లీ మ్యాచ్ లో భాగంగా కుత్బుల్లాపూర్ రిపోర్టర్స్ టీమ్ దుండిగల్ పోలీస్ టీమ్ ఆడిన మ్యాచ్ లో పోలీస్ టీమ్ విజయం సాధించింది. గెలుపొందిన విజేతలకు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ సిఐ సతీష్ హాజరై బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ట్రోఫితో పాటు 20 వేల నగదు, రన్నరప్ కు ట్రోఫితో పాటు పదివేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కుత్బుల్లాపూర్ రిపోర్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## తాళ్ళరాంపూర్ లో పోషణ మాసం

**అక్షర విజేత, ఏర్గట్ల** : మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో పోషణ మాసం సందర్భంగా గురువారం అంగన్ వాడి పాఠశాలలో తల్లులకు అవగాహన కలిపించడం జరిగింది. పోషక విలువలువలు కలిగిన సమతుల ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉండటానికి తగిన జాగ్రత్తలు పాటించడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎల్ఎం ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు అనురాధ, రాజమణి, కె. గౌతమి, పి.గౌతమి పాల్గొన్నారు.



# మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ గేమ్స్ ప్రారంభం

### క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం: మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్



**అక్షర విజేత: చిగురుమామిడి:**క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని చిగురుమామిడి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎస్.జి.ఎఫ్( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడలను ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్, మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ రాజేష్ లతో కలిసి ప్రారంభించారు.ముందుగా ఎస్.జి.ఎఫ్ క్రీడల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అన్నారు.అనంతరం ఎస్.జి.ఎఫ్ క్రీడల ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. వాలీబాల్ పోటీలను స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ సర్వీస్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ క్రీడల సెక్రటరీ సమ్మయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పావని, విజయలక్ష్మి, జయప్రద,రబియా బస్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కిషన్ నాయక్, బాల్ రెడ్డి, చంద్రశేఖర్, ముని ప్రసాద్, లింగారెడ్డి, మల్లేశం,రవీందర్,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు చైతన్య, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో డిగ్రీ కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నిర్వహించిన వ్రాత పరీక్షలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్రంలో ఎక్కడలేని విదంగా పక్కా బిల్డింగ్ కంప్లీట్ చేసుకున్న తరువాత కళాశాలను ప్రారంభించామని గుర్తుచేశారు,అనంతరం కే.జి.బి.వి బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి భోజనం చేస్తున్న విద్యార్థినిలతో పాటు కాసేపు కూర్చొని వారు తింటున్న బోజనాలను పరిశీలించారు. విద్యార్తినిలకు నాణ్యమన విద్యా, భోజనం వసతులు అందించే విదంగా కృషిచేయాలని ఉపద్యాయురాళ్లకు చెప్పారు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో, విద్యా,వైద్యం,వ్యవసాయం,ఉపాధి రంగాలను బలోపితానికి కేసీఆర్, కృషిచేశామన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నింటినీ గాలికి వదిలేసి మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇర్రోడి గల్లి గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా లడ్డు పూజ



**అక్షర విజేత, ఆర్మూర్** : బాల్కొండ నియోజకవర్గం లోగల భీంగల్ పట్టణంలోని ఇర్రోడి గల్లి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆరవ రోజైన గురువారం వేద పండితులచే వినాయకుని విగ్రహం వద్ద మహా లడ్డు, యజ్ఞం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన మహిళా భక్తులు ఘనంగా నిర్వహించారు. మహా లడ్డును భీంగల్ బస్టాండ్ హనుమాన్ మందిరం నుండి లడ్డును శోభయాత్రగా మంగళహారతులతో, డప్పులతో, వాయిద్యాలతో, కీర్తనలు భజన పాటలు పాడుతూ శోభయాత్రగా, ఇర్రోడీ గల్లి గణేష్ మండపానికి తీసుకురావడం జరిగింది. తధానంతరం లక్ష్మీ నరసింహ స్వామి అర్చకులు వాసు పంతులు ఆధ్వర్యంలో వందమంది మహిళలచే మహా లడ్డు స్వామి వారి పూజా విధానం, తోటి నైవేద్యం సమర్పించి, కుంకుమార్చన పూజ ఘనంగా నిర్వహించారు .శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు నంబి వాసుదేవాచార్యులు మాట్లాడుతూ శుద్ధమైన మహా లడ్డు ప్రసాదం ను పొలంలో చల్లుకుంటే దుష్ట శక్తులు తొలగిపోతాయని, చీడ పురుగులు తొలగిపోతాయని, వ్యాపారవేత్తలకు లడ్డూ ప్రసాదం వల్ల, అధిక లాభాలు, సుఖ సంపదలు పొందుతారని ఆయన అన్నారు. గణపతి ప్రసాదం స్వీకరించడం వల్ల విద్య బుద్ధులు చేకూరుతాయని తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఇటువంటి పెద్ద కార్యక్రమాన్ని, ప్రతిరోజు నిత్య అన్నదానం నిర్వహిస్తునందుకు యూత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ భక్తులు, యూత్ సభ్యులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు గజ్వేల్ పోలీసుల దాడి

**అక్షర విజేత గజ్వేల్** :గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగుపల్లి గ్రామ శివారులో ఉన్న కుర్మ సంఘం బిల్డింగులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు సంయుక్తంగా వెళ్లి రైడ్ చేసి 05 మంది వ్యక్తులు కలసి పేకాట అడుతుండగా అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5,100/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.



గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. 1 బక్కోళ్ల కుమార్ 2 గజ్జల మల్లేష్3 బక్కోళ్ల రమేష్ 4 ఎర్రబెరి ముత్యాలు5 పెద్దాపుల్ల ప్రశాంత్ పైన తెలిపిన వారి నివాసం సంగుపల్లి గ్రామానికి చెందినవారే.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగాఉంచడంజరుగుతుందన్నారు.

అక్షర విజేత

## ఏసిబికి చిక్కిన గ్రామపంచాయితీ కార్యదర్శి



**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్యదర్శిగా పనిచేస్తున్న నవీన్ 2వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే నందిపేట్ మండలం కంఠం గ్రామానికి చెందిన సుభాష్ అనే వ్యక్తి ఇంటి వివరాలు ఆన్ లైన్ కోసం కార్యదర్శి నవీన్ నీ సంప్రదించగా, లంచం ఇవ్వమని డిమాండ్ చేసాడు. విసిగి పోయిన బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ నవీన్ కు లంచం ఇస్తుండగా డీస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఇంకా సోదలు జరుగుతున్నాయి.

## గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న తండా వాసులు



అక్షరవిజేత,కంగ్టి :: సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా లో శ్రీ సేవ గణేష్ మండలి తరపున బుధవారం రాత్రి లడ్డు ప్రసాదాన్ని , వేలం పాట వేశారు ఈ వేలం పాటలో లో జాదవ్ సురేష్ 25000 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు, అలాగే తండా వాసులు విఘ్నేస్వరు నికి, పూజలు నిర్వహించి, అన్న దాన ప్రసాదాన్ని స్వికరించారు, ప్రతి ఒక్కరు తమ కోరికలు తీర్చాలని, వచ్చే సంవత్సరం వరకు, పాడి పంటలు, శాశ్యామలంగా పండాలని తండాలో అందరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు ఉండాలని కోరు కుంటూ, గురువారం నిమర్జనం చేసారు, ో శ్రీ సేవ గణేష్ యూత్ తో పాటు బాల వినాయకులు(బాలురు ) తండా వాసులు పురుషులు మహిళలు పాల్గొని తమ భక్తి ని చాటారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుధాకర్, ప్రదీప్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సత్తిరెడ్డి, వెంకటేష్ ,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు నవీన్, రాంచందర్ నాయక్, గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.



**అక్షర విజేత, చండూరు :** అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విమర్శిస్తూ, భారతీయులను అవమాన పరిచే విధంగా మాట్లాడే విధానాన్ని ఖండిస్తూ గురువారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సెంటర్ లో బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సీనియర్ నాయకులు తడకమళ్ళ శ్రీధర్, ఉపాధ్యక్షులు కటకం నరేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సామ వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సిరిసన వాడ నాగరాజు, పార్టీ కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం, సామ రఘుమారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పర్సనబోయిన శ్రీను, బూతు అధ్యక్షులు గిల్లూరి వెంకన్న, పాలకూరి నరసింహ, పగిల్ల రాజు, మంచుకొండ సాగర్, తరకంటి రాజు, గండూరి శివ, గన్నవరం నాగరాజు, జిట్టగోని పండు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు వల్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం** ఎం ఆర్ ఆర్ నిధులు ద్వారా సీసీ రోడ్డు, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో బొడ్రాయి దగ్గర నుండి పోస్ట్ ఆఫీస్ లైన్,ఉరచెర్వు కట్టవరకు నిర్మిస్తున్న రోడ్డు, ఎం ఆర్ ఆర్ 2021-2022 నిధులు ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం, వ్యయం 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మీడియా మిత్రులతో మాట్లాతూ..గత 5 సంవత్సరాలలో పల్లె ప్రగతి అనే కార్యక్రమం తీసుకువచ్చి గ్రామాల రూపురేఖలు మార్చడానికి గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ,గ్రామాలు పరిశుభ్రంగా ఉండడానికి డంపింగ యార్డ్, వైకుంఠ దామాలు ,నర్సరీలు,లాంటి కార్యక్రమాలు చేసి గ్రామాల్లో పాలన ఎలా ఉండాలో అభివృద్ధి అంటే ఇలాఉండలని ఆచరణలో చేసి చూపించినది కేవలం కేసీఆర్, మాత్రమే అని అన్నారు,ఈ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్



**అక్షర విజేత మణుగూరు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక చవితి వేడుకలకు సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్ ముఖ్యఅతిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ బౌద్ధ భూమిపై బౌద్ధఆలోచనలతో మొదలైన సాంప్రదాయాలలో తరతరాలుగా బౌద్ధాన్ని లేకుండా చేస్తున్న వైనం ప్రతి ఒక్కరు మూఢనమ్మకాలకు తావు ఇవ్వకుండా ధర్మానుసారమైన భక్తి భావంతో నడుచుకోవడం వారిపట్ల వారి కుటుంబం పట్ల వారు నిర్వహిస్తున్న వృత్తిపట్ల ఎంతో దోహదపడుతుంది అని తెలియజేస్తూ,మీరు సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ అయినప్పటికీ మీరు చేసే సేవా కార్యక్రమాలు కావచ్చు భక్తి పరమైన కార్యక్రమాలు కావచ్చు చాలాచక్కగా నిర్వహిస్తున్నారని.సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్ రామవుతార్ టీంని అభినందిస్తూ.ఈ వినాయక చవితి వేడుకల్లో నిర్వహించే కార్యక్రమాలు ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ఆరోగ్యదాయకంగా ముందుకు సాగాలని.పత్రికా ముఖంగా వినాయక చవితి ఉత్సాహ కమిటీలకు తెలియజేశారు, అలాగే ఈ భక్తి భావాలతో కూడిన వినాయక చవితి కార్యక్రమాలలో డిజె సౌండ్ లు పటాసులు యువత మద్యం మత్తులో తూలే సంఘటనపై వినాయక ఉత్సవ కమిటీ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించి యువతరాన్ని సన్మార్గంలో నడిపించే బాధ్యత ఎంతో అవసరమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఏ మంగీలాల్, రామవుతారు.పి వీరబాబు, ఏ ప్రవీణ్ కే భరత్.ఎం సుధాకర్ ఎం శ్రీనివాస్.సాయిరాం కే సంతోష్.భానోత్ నారాయణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు,

## అధికారులు సమన్వయంతో

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**




**అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** జిల్లాలో జిల్లా పరిషత్, మండల పరిషత్ లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జడ్పీ ప్రత్యేకాధికారి పి.ప్రావీణ్య అన్నారు.గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ హాలులో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 58 అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 1.31 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ లకు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి ఉన్న మార్గాలను ఆలోచించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న భవనానికి మరమ్మతులు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల, జిల్లా పరిషత్తులలో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు జిల్లా పరిషత్ కు, మండలాలకు సంబంధిత సాధారణ నిధుల గురించిన వివరాలను, అధికారులు సిబ్బందికి సంబంధించిన వివరాలు, అధికారులు సిబ్బందికి సంబంధించిన జిపిఎఫ్ వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి, ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

గజ్వేల్ పాండవుల చెరువును ,
ప్రజ్ఞాపూర్ చెరువును , పర్యవేక్షణ
గణపతినిమజ్జనకార్యక్రమాన్ని
శాంతియుతంగా నిర్వహించుకోవాలి
మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గజ్వేల్ సిఐ సైదా



**అక్షర విజేత గజ్వేల్ :**సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లోని పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్ ఊర చెరువును గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లును మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ,సిఐ సైదా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని, సాయంకాలం త్వరగా గంటల గణపతి మండపాల నుంచి శోభ యాత్ర నిర్వహించాలని, పెద్దపెద్ద డిజె బాక్సులు పెట్టకుండా, భక్తి భజనలతో శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య , వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ వంటేరు గోపాల్ రెడ్డి, గంగిశెట్టి చందన రవీందర్,బొల్లిపల్లి బలమణి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ ఏ ఈ శ్రీధర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ, మారుతీ, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, వార్డ్ సభ్యులు, నాయకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత కొత్త శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత:చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి 63వ పుట్టినరోజు వేడుకలు చిగురుమామిడి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు మడలంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.2018 లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి నుండి పార్టీ గాడిలో పెట్టి అటు పార్టీ కి, ఇటు కార్యకర్తలకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కి పెద్ద దిక్కాయ్యడని పలువురు నాయకులు కొనియాడారు. అత్యున్నత పదవులను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ సిఎం కేసీఆర్ సూచనలతో పార్టీ కి అత్యున్నత సేవలు అందిస్తూ.నియోజకవర్గంలో మచ్చ లేని నాయకులు గా శ్రీనివాస్ రెడ్డి ముద్ర వేసుకున్నారని వారు అన్నారు.2018 నుండి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్ లో పార్టీ కి ఆయన లాంటి నాయకులు అవసరం అని అభిమానులు కొనియాడారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి లో రోగులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. తమ అభిమాన నాయకుడు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని రాజకీయంగా, ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆ లంభోదరుడి ఆశీస్సులు ఆయనపై ఉండాలని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణరెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, పార్టీ కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బెజ్జంకిరాంబాబు,రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం,యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు బోయిని మనోజ్, సోషల్ మీడియా అధ్యక్షులు బొట్ల రవీందర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ కరివేద మహేందర్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్, శ్యామకుర సంపత్ రెడ్డి,మల్లేశం,సిరాజ్ పాషా,కత్తుల రమేష్,బిల్లా వెంకట్ రెడ్డి, కత్తుల రమేష్ యాల్ల జనార్దన్ రెడ్డి,రావుల ఎంకన్న, తిరుపతి రెడ్డి, బోయిని రమేష్, కో అప్షన్ మెంబెర్ మక్బుల్ పాషా, నాయకులు కిష్టారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభంజన్ రెడ్డి, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధం చేయండి..

అధికారులను ఆదేశించిన కలెక్టర్

**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.గురువారం గణేష్ నిమజ్జన ప్రదేశాలైన కాజీపేట పరిధిలోని బంధం చెరువు, హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, హసన్పర్తి లోని పెద్ద చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేల తో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్తు దీపాలను, బ్యారీకేడింగ్ ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని, వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ను ఏర్పాటు చేయాలన్నారు. డిసిపి సలీమా, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.



## బోదేపల్లి గ్రామన్ని సందర్శించిన డివిజనల్ పంచాయితీ అధికారి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ, బోదేపల్లి గ్రామల్లో ఆర్మూర్ డివిజనల్ పంచాయతీ అధికారి శివ కృష్ణ సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో నిలువ నీటిని తొలగించడం, ఆంటీ లార్వా స్ప్రే, పిచ్చిముక్కల తొలగింపు మురికి కాలువలలో పూడికతీత పనులను పర్యవేక్షించినారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య సిబ్బందితో, అంగన్వాడి సిబ్బందితో సమన్వయంతో వ్యాధుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పైన పేర్కొన్న అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడిఓ గంగా మోహన్, ఎంపీఓ రజనీకాంత్, వనిత పంచాయతీ కార్యదర్శులు కారొబార్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## నరేందర్ గౌడ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అక్షరవిజేత, పాపన్నపేట** మండల కేంద్రమైన పాపన్నపేటలో నిర్వహించిన క్రీడల పోటీలలో క్రీడాకారులకు అన్నదాత గా వ్యవహరించిన పాపన్నపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్ ను గురువారం సాయంత్రం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలు కు మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ అప్ప, ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, లింగంపేట నరేందర్ గౌడ్, వివిధ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు భారీ స్పందన

సబితా ఇంద్రారెడ్డి ప్రోత్సలంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లాల గుడా శ్రీరస్తు కన్వర్షన్ హాల్లో మహిళలకు జాబ్ మేళా నిర్వహించబడుతుంది భారీగా తరలివచ్చిన మహిళలు సబితా ఇంద్రారెడ్డి, ఫాక్స్ కాన్ కంపెనీ వారితో మాట్లాడి ఏజ్ క్రైటీరియాని సడలించాలని కోరడంతో తక్షణమే ఒప్పుకోవడం జరిగింది ఏజ్ క్రైటీరియాను సడలించారు 30 సంవత్సరాల లోపు ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఇప్పుడే తెలిపారు కావున ఎవరైనా అర్హులైన మహిళలు ఎవరైనా ఉంటే సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా శ్రీరస్తు కన్వర్షన్ హాల్లో తమ యొక్క దరఖాస్తులను నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, మహేశ్వర్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి , మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్, మహేందర్ పాల్గొన్నారు.



## మద్యం సీజ్ చేసిన ఎస్ఐ రాజు గౌడ్

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్ట్ షాప్ లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని సమాచారం రాగా కొమరవెల్లి ఎస్ఐ, సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగింది. బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నటువంటి వల్లపు వెంకటేష్ తండ్రి నరసయ్య, మాదాసు రమేష్ తండ్రి చంద్రయ్య ల వద్ద నుంచి మద్యం సీజ్ చేయడం జరిగింది. వీరి ఇరువురి పై కేసు నమోదు చేయడం జరిగిందని కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ తెలిపారు.

## ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ దిలీప్‌పై విచారణకు డీసీ ఆదేశం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగర ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ దిలీప్ పై విచారణ చేపట్టాలని గురువారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌హెచ్‌ఓ పై ఎక్సైజ్ సూపరిండెంట్ మల్లారెడ్డిని విచారణ చేపేట్టాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. డిపో విచారణలో ఆలస్యంతోపాటు ఎస్‌హెచ్‌ఓపై అరోపణలపై విచారించాలని ఈనెల 9న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విచారణ పూర్తి చేసి ఏడు రోజులలో నివేదికను అందించాలని ఎక్సైజ్ ఈఎస్‌కు ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఓ దిలీప్ పై నగరం నుంచి రాష్ట్ర ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు వెళ్లినట్లు తెలిసింది.

## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ఊరేగింపులకు డీజే అనుమతి లేదు రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్




అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకుని రెబ్బెన మండలం పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మండలంలోని డీజే సౌండ్ సిస్టం నిర్వాహకులకు రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్ యందు మీటింగ్ నిర్వహించి వారికి పలు సూచనలు ఇచ్చినారు సుప్రీంకోర్టు యొక్క సూచనల మేరకు డిజె సౌండ్ సిస్టం ఎక్కడ అనుమతి లేదు ముఖ్యంగా రానున్న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో చాలామంది అనుమతి లేకుండా డిజె సిస్టం ఏర్పాటు చేసుకుంటున్నారని సమాచారం మేరకు గురువారం రెబ్బెన మండలంలోని డిజె సిస్టం నిర్వాహకులకు ముందస్తుగా మీటింగ్ ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాలకు డిజె సౌండ్ సిస్టం ని పెట్టరాదని చెప్పడం జరిగింది, ఎవరైనా పెట్టినట్లయితే అట్టి గణేష్ మండల నిర్వాహకుల మీద మరియు డిజె సిస్టం ఆర్గనైజర్ల మీద కేసు నమోదు చేయడమే కాకుండా వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది ఈ సందర్భంగా డీజే నిర్వాహకులకు అందరికీ ఎస్సై రెబ్బెన నోటీసులు అందజేయడం జరిగినది కావున గణేష్ మండప నిర్వాహకులకు విజ్ఞప్తి ఎవరు కూడా డీజే సిస్టం ఏర్పాటు చేసుకొని నిమజ్జన కార్యక్రమాలను చేయరాదని ఈ సందర్భంగా ఎస్సై తెలియజేయడం జరిగినది గణేష్ మండప నిర్వాహకులు గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకొని పోలీస్ వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ చెప్పడం జరిగినది

## గీతాకార్మికుల డబ్బులు దుర్వినియోగంపై ఈఎస్‌కు ఫిర్యాదు

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని టీసీఎస్-3 అధ్యక్షులు కొత్తూరు రవీంధర్ గౌడ్, సొసైటీ డబ్బులను దుర్వినియోగం చేస్తున్నారని గీతాకార్మికులు ఎక్సైజ్ ఈఎస్ మల్లారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత అధ్యక్షులు కొత్తూరు రవీంధర్ గౌడ్, సేపూర్ స్వామిగౌడ్, సేపూర్ సుమన్ గౌడ్ తోపాటు సొసైటీకి సంబంధంలేని వ్యక్తులు అయిన సేపూర్ జయసింహ గౌడ్, బుర్ర శ్యాంసుందర్ గౌడ్, ఎస్.నాగరాజు గౌడ్‌లతో కుమ్మక్కై సొసైటీ డబ్బులను వారికి ధారాదత్తం చేస్తున్నారని, వీరితో కలిసి వాటాలను పంచుకున్నట్లు పేర్కొన్నారు. కార్మికులే యజమానులుగా డిపోను నడుపుతున్నామని బయటకు చెబుతూ కార్మికులకు మాత్రం గత సంవత్సరం నుంచి కేవలం నెలకు 4 వేలు మాత్రమే ఇస్తున్నట్లు ఈఎస్ దష్టికి తీసుకువచ్చారు. వచ్చిన లాభాలను కార్మికులకు పంచకుండా అధ్యక్షులు సొసైటీలోని సేపూరు స్వామి గౌడ్, సేపూరి సుమన్‌గౌడ్‌లు కుమ్మక్కై సొసైటీ డబ్బులను కాజేస్తున్నారని చెప్పారు. కార్మికులకు ఎటువంటి సంబంధం లేకుండా డిపోలో కార్మికులకు చెందిన వాటాలను అక్రమంగా బయట వ్యక్తులకు లక్షల రూపాయలకు అమ్ముకోవడం జరిగిందన్నారు. టీసీఎస్%-%3 అధ్యక్షులు కె.రవీంధర్ గౌడ్ సొసైటీ బైలాకు విరుద్ధంగా వెళుతూ కార్మికులకు రావలసిన వాటాలను లాభాలను ఇవ్వకుండా తన సొంత నిర్ణయాలు తీసుకొని బయట వ్యక్తులకు అప్పజెప్పి అక్రమాలకు పాల్పడుతున్నందున, దీనిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. డిపో నిర్వహణలో అక్రమంగా చొరబడిన వ్యక్తులు సేపూరు జయసింహా గౌడ్, బుర్ర శ్యాంసుందర్ గౌడ్, ఎస్.నాగరాజు గౌడ్‌ను డిపో నుంచి బయటకు పంపాలని, డిపోను కార్మికులే నిర్వహించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## అధికారం దుర్వినియోగం చేస్తున్న ఈవో శేషు భారతి

దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్కు పిర్యాదు



అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ భద్రకాళి దేవస్థానం భక్తులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం భక్తులను దూషించడం పరిపాటిగా జరుగుతూ ఉందని భక్తులు సమర్పించే కొబ్బరికాయలు కొట్టినానంతరం టెండర్ దారుడు వాటి నుంచి వచ్చే నీటిని తిరిగి భక్తులకు అమ్ముతున్న వైనం , అమ్మవారికి భక్తులు వారి కోరికలను మానసికంగా అర్పిస్తూ , వారి కర్మలను టెంకాయ రూపకంగా సమర్పించడం జరుగుతుంది అలాంటి నీటిని ఇతర భక్తులకు ఇవ్వడం అశుభ్రంగా భావిస్తున్నాము కావున టెండర్దారుపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ వెంటనే టెండర్ను రద్దు చేయవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటనలో తెలిపారు,కొబ్బరికాయలు , పూలు అమ్మే టెండర్ దారుడు దేవాలయం నిర్ణయించిన రుసుము కంటే 200 శాతం రేట్లు డబ్బులు వసూలు చేస్తున్నాడు,దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఈవో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని,అత్యంత ప్రధానమైన అంశం భద్రకాళి అమ్మవారికి భక్తులు సారే రూపకంగా అందించే చీరల్లో అతి ఖరీదైనవి తక్కువ రేటు కోడ్ చేస్తూ బయట అధిక రేట్లకు అమ్ముతూ వారి అనుకూలమైన వ్యక్తులకు లెక్క పత్రం లేకుండా సమర్పిస్తున్నారు.ఉచిత చెప్పుల స్టాండు వద్ద దేవాలయ ఉద్యోగుల్లోని ఒక వ్యక్తి మనుషులను పెట్టి చెప్పుల స్టాండ్ దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఇవ్వని వారిని దూషణలు చేస్తూ కొన్ని సందర్భాల్లో దౌర్జన్యాలు చేస్తూ భక్తులకు ఇబ్బందికరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు . తగు విచారణ చేసి ఆ ఉద్యోగిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.కంటికి కనబడుతున్న మేరకే ఇన్ని అక్రమాలు జరుగుతూ ఉంటే దేవాలయ ఆడిటింగ్ విషయంలో ఇంకెన్ని లోపాలు జరుగుతున్నాయో..? గమనించవలసిందిగా కోరుతూ వెంటనే ఉన్నత స్థాయి కమిటీ వేసి తగు విచారణ చేయవలసిందిగా అదేవిదంగా ఇలాపలు అంశాలలో జరుగుతున్న పొరపాట్లను , అక్రమాలను ఈవో దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకుపోగా వారికి అనుక్షణం సహకారం అందిస్తున్నారని,కావున ఈవో విధి నిర్వహణలో కూడా చాలా లోపాలు ఉన్నాయి ,కాబట్టి వెంటనే శాఖ పరిమైన చర్యలు తీసుకుంటూ భద్రకాళి దేవస్థానం నుండి మార్చవలసిందిగా తగు విచారణ చేసి తప్పు చేసిన ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అలాగే టెండర్ దారులు దేవాలయ విధివిధానాలను ఉల్లంఘించినందున వెంటనే టెండర్ను క్యాన్సల్ చేసి కొత్త టెండర్దారులను పిలవలసిందిగాకోరుతున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్ , వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి నాగరాజు ఉన్నారు

## ఎర్రవల్లి గ్రామం తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం

మట్టి గణపతితో స్ఫూర్తినిచ్చిన హనుమాన్ భక్త మండలి

50 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక గ్రామం

నాటి నుండి నేటి వరకు ఆగని భజనలు, కీర్తనలు

ఆ గ్రామంలోని ప్రతి వ్యక్తి భగవంతుని సేవకు పాత్రుడే

ఘనంగా సన్మానించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :భగవంతుని పేరు చెపితే చాలు ఆ గ్రామంలో ప్రతి భక్తుడు కూడా భక్తితో పరవశిస్తారు. అందుకే అ గ్రామం గణపతి ప్రతిష్టించడంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని



శ్రీరామకోటి ధార్మిక సేవా సంస్థ వారు గురువారం నాడు ఎర్రవల్లి హనుమాన్ భక్త మండలి వారిని శాలువా కప్పి సీతారాముల చిత్రపఠాన్ని అందజేశారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవలో తరించే భాగ్యం అందరికీ రాదన్నారు. 50 సంవత్సరాలనుండి గణపతిని ప్రతిష్టించారంటే వీరి భక్తి అమోగం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం ఎర్రవల్లి గ్రామం అన్నారు. గణపతి నవరాత్రులే కాకుండ ప్రతిరోజూ నామ సంకీర్తనలో పాల్గొనడం ఈ గ్రామం విశిష్టత అని కొనియాడారు. అనంతరం భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. మట్టి గణపతుల గురించి ప్రోత్సహించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి చేయడం హేయమైన చర్య

- ఆంధ్రా గుండాలతో అరికెపూడి దాడులకు పాల్పడటం పై ఆగ్రహం
- సంస్కార హీనుడు అరికెపూడి గాంధీ
- ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా..?
- ప్రజలు అందుకేనా గెలిపించింది..?
- నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తాట తీస్తాం
- బ్రోకర్లు ఎవరో ప్రజలకు తెలుసని స్పష్టం
- అరికెపూడికి దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్
- కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని ఊసరవెల్లిలా మాటలు మార్చుతున్నారని మండిపాటు
- ఎమ్మెల్యే అరికెపూడిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ఆంధ్రా గూండాలను దాడికి ఉసి గొల్పిన అరికెపూడి గాంధీ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. బూతులతో పాడి కౌశిక్ ను తిట్టారని, అదే మాటలు తాము అనలేక కాదని, తమకు సంస్కారం ఉంది అని వెల్లడించారు. అరికెపూడి గాంధీ ఓ సంస్కార హీనుడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవాం కాదా..? అని నిలదీశారు. మగాడిలా రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. భారాసలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు చేసేవన్ని సవట పనులు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారాస నేతలను నోటికి ఏది వస్తే అది అంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గురువారం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఓ ప్రజా ప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా అని గాంధీని ప్రశ్నించారు. అరికెపూడికి కొంచెం సంస్కారం ప్రసాధించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. శేరిలింగంపల్లి ప్రజలకు ఇప్పుడిప్పుడే నీ బుద్ధి తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన నువ్వు ప్రతిపక్ష పార్టీపలో ఉన్నట్లు ఎలా అవుతుందని నిలదీశారు. ముందు శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోరారు. ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని ధ్వజమెత్తారు. భారాసను విమర్శించే అర్హత అరికెపూడి గాంధీకి లేదని రవీందర్ యాదవ్ అన్నారు. గులబీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. బ్రోకర్ లు ఎవరో శేరిలింగంపల్లి ప్రజలకు బాగా తెలుసని వెల్లడించారు. త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు భారాస కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రవీందర్ యాదవ్ అన్నారు.

# ఆర్మూర్ లో హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఎంపిక



**అక్షర విజేత, ఆర్మూర్ :** తెలంగాణ రాష్ట్రం హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఆర్మూర్ లోని పెర్కిట్, విశాఖ నగర్ లో ఉన్న నవ్య భారతి గ్లోబల్ స్కూల్ నందు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్స్ ఎంపికని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ ఎంపికకు నిజాంబాద్, కామారెడ్డి వివిధ స్కూల్స్ మరియు కాలేజ్ ల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక చేయడం జరిగినది. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14,15 తేదీలలో హన్మకొండ జేన్ స్టేడియంలో జరగబోయే 38వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా పేట సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి పాల్గొని ఎంపిక పోటీలను ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, కోశాధికారి గట్టడి రాజేష్, హాకీ సంఘం అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ షెల్లి, హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు కొంద్రా అంజు, అజ్మాత్, సురేష్ సంజీవ్, నవీన్, రహుల్, గోవింద్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామంలో పలు బాధిత కుటుంబాలను గురువాం బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ధర్మోరా గ్రామానికి చెందిన మూసుకు భూమా రెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన మాజీ తాజా సర్పంచ్ మండల రాజేశ్వర్ ఇటీవల ప్రమాదానికి గురై గాయాలపాలై చికిత్స చేయించుకున్న, మాజీ సర్పంచ్ మండల రాజేశ్వర్ కుటుంబాన్ని సందర్శించి పరమార్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్, శ్యామ్ గౌడ్, నరేష్, మహేష్, రాజు, నవీన్, అనిల్, నిశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతికి సంతాపం



అక్షర విజేత, కొమురవెల్లి: సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారు మృతికి సంతాపం ప్రకటిస్తూ సిపిఎం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కార్యాలయంలో ఆయ ముందు చిత్రపటానికి నివాళులర్పించి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అత్తిలి శారద, తాడూరు రవీందర్, మండల నాయకులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, సుక్క ఎల్లయ్య, ఆరుట్ల రవీందర్, తాడూరి భరత్, నవీన్, రాజేశం, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని చెరువులు కుంటల పరిశీలన



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలోని వినాయక నిమజ్జనాల కోసం చేర్యాల సీఐ శ్రీను కొమరవెల్లి ఎస్ఐ రాజు తో కలిసి వివిధ గ్రామాలలోని చెరువులు, కుంటలను పరిశీలించి తగు ఏర్పాట్లు చేయాలని గ్రామపంచాయతీ సెక్రటరీలు, సిబ్బందిని సూచించడం జరిగింది. నిమజ్జన పాయింట్లలో లైటింగ్స్, భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్సై గారిని సూచించడం జరిగింది. చెరువులలో లోతు తక్కువ ఉన్న ప్రాంతంలో నిమజ్జనాలు చేయాలని, నిమజ్జన పాయింట్లలో గజ ఈతగాళ్లు ఉండాలని సూచించారు. అలాగే వివిధ గ్రామాలలోని గణేష్ మండపాలను పరిశీలించి డిజెలకు అనుమతి లేదని భక్తిశ్రద్ధలతో నిమజ్జనాలను చేయాలని వారికి తగు సూచన చేశారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

అక్షర విజేత, ఏర్గట్ల : గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ బస్టాండ్ గణపతి వద్ద గురువారం యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, బద్దం శ్రీనివాస్, ముస్కూ మోహన్ రెడ్డి, శ్యామ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి మరణం విచారకరం.

దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది.

తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే ఓ గొప్ప మహా నాయకుడిని కోల్పోయామని, సీతారాం ఏచూరి మరణం విచారకరమని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ పేదల పెన్నిధి, సామాన్య ప్రజానీకం పాలిట ఆపద్బాంధవుడు గా ఉన్న సీతారాం ఏచూరి మరణం సామాన్య పేద మధ్య తరగతి ప్రజానీకానికి తీరని లోటని పేర్కొన్నారు. ఎటువంటి పదవులను ఆశించకుండా ప్రజా క్షేమం కోసం నిరంతరం పనిచేసిన గొప్ప నాయకుడిని ఆయన కొనియాడారు. సిపిఎం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపించిన నిఖార్సయిన నాయకుడిని ఆయన చెప్పుకొచ్చారు.

# క్రీడా దుస్తులు పంపిణీ చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు

అక్షర విజేత:చిగురుమామిడి విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలాడి లక్ష్మణరావు అన్నారు.చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా పనిచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు పోలోజు ప్రతిమ బదిలీపై వెళ్తున్న సందర్భంగా 60 మంది విద్యార్థులకు 25,000 రూపాయల క్రీడ దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఎంత సంపాదిస్తున్నం అనేది ముఖ్యం కాదు,సమాజానికి ఇవ్వడం అనేది ఎంతో ఆదర్శమైన లక్షణమని అన్నారు.విద్యార్థులకు ఈలాంటి లక్షణం పాఠశాల స్థాయి లో నేర్పించాలని ఇలా బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు తను పనిచేసిన పాఠశాల నుండి ప్రమోషన్ బదిలీపై వెళ్ళినందుకు, తను వృత్తి పట్ల నిబద్ధత కలిగి, విద్యార్థులపై ప్రేమ, ఆప్యాయతలు




చూపుతూ, తోటి ఉపాధ్యాయులకు గౌరవ మర్యాద లిస్తూ గుర్తుగా ఇలాంటి దుస్తులు అందజేసినందుకు పోలోజు ప్రతిమను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.శ్యామయ్య,చింతం జ్యోత్స్న, బి.శంకర్, ఎస్.రమాదేవి, వి.చంద్రశేఖర్, పి.జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసం కలిగిస్తాయి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల బాల్కొండ మండల కేంద్రంలో అంతర్ పాఠశాలల క్రీడల ఫైనల్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు, క్రీడల వల్ల దేహదారుఢ్యంతో పాటు, మానసి కొల్లాసాన్ని అందిస్తుందని అన్నారు. అంతర్ పాఠశాలల క్రీడల ముగింపు ఫైనల్ మ్యాచ్ బాల్కొండ ఉన్నత పాఠశాల క్రీడాకారుల, ముప్కాల్ ఉన్నత పాఠశాల క్రీడాకారుల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుండగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్ మ్యాచ్ను ఆయన ప్రారంభించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని ఆయన పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు మరిన్ని గెలుపుల కోసం కృషి



చేయాలని, ఓడినవారు మరోసారి గెలుపు కోసం దృఢ నిశ్చయంతో కృషి చేసేందుకు ప్రయత్నించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్ పాఠశాల క్రీడాలను నిర్వహించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, పిఈటి పాల్గొన్నారు.

# బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి.

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 విభాగాలలో కోకో, కబడ్డీ, వాలీబాల్, క్రీడల్లో గెలుపొందిన బాల,బాలికలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరై విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్టోల సంజీవరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారికి తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు కూడా అంతే బాధ్యత ఉందని, ఒక విద్యార్థి ఎంత ఉన్నత శిఖరాలను ఎదగాలన్న దానికి ఉపాధ్యాయుడే కారణమని నేను కూడా మీ స్థాయి నుంచి విద్యను నేర్చుకున్నాను కాబట్టి ఈ స్థాయికి ఎదగలిగానని, మీరు కూడా బాగా చదివి మీకు విద్యను నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగినది, అండర్ 17 అండర్ 14 వాలీబాల్ విభాగంలో కరేముంగి విద్యార్థులు, కబడ్డీ విభాగంలో మోర్గి మాడల్ స్కూల్ విద్యార్థులు, దామరగిద్ద స్కూల్ విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ నాగల్ గిద్ద స్కూల్ విద్యార్థులు, శ్రీ గాయత్రి స్కూల్ నాగల్ గిద్ద విద్యార్థులకు, అనుభవ్ గురుకుల్ స్కూల్ విద్యార్థులకు,




కరస్ గుత్తి స్కూల్ విద్యార్థులకు, శాసనసభ్యులు బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

అక్షర విజేత, ఆర్మూర్ : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మూడు మండలాల కు చెందిన 20, మంది విశిష్ట సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రజనీష్ కిరాడ్, కార్యదర్శి రాస ఆనంద్, ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ నిర్వహించిన ప్రాజెక్ట్ చైర్మన్లు విజయ సారథి,పుష్పాకర్ రావు,చౌటీ లైంబద్రి, కాంతి గంగారెడ్డి లు పాల్గొని, జ్యోతి ప్రజ్వలనగావించారు.ఈ సందర్భంగా అధ్యక్ష ఉపన్యాసంలో సభాధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో ఉత్తమ సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ దేశాన్ని సమాజాన్ని కొన్ని కోట్ల క్షణాలు కాపాడే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా మరింత కృషి చేయాలని ఈ అవార్డు మీలో మరింత రెట్టింపు ఉత్సాహాన్ని పెంచాలని ఈ ఉత్తమ టీచర్ అవార్డును అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా గడ్డం చరణ్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసయ్య, ఖాందేశ్ సత్యం, విద్యా గోపికృష్ణ, లక్ష్మీనారాయణ, సురేష్, నరేష్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంధర్, వన్నెల దేవి రాము, సన్మాన గ్రహీతలు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలలో విష జ్వరాలపై విద్యార్థులకు అవగాహన.



అక్షర విజేత:చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పద్మపాని సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు విష జ్వరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లింక్ వర్కర్ కనకం మమత మాట్లాడుతూ సుఖ వ్యాధులు,టీబి వంటి వ్యాధుల లక్షణాలు,వాటి నివారణ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గోనుగోపుల గ్రామంలో పోషణామాసం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ సెక్టార్ పరిధిలోగల గోనుగొప్పుల గ్రామంలో గ్రామస్థాయిలో అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న, ప్రీ స్కూల్ విద్యా ప్రాధాన్యత గురించి తెలియజేయడం జరిగింది. కథల వలన పిల్లలకు భాషా నైపుణ్యం, కొత్త పదాలు, కుతూహలం, హావభావాలతో చదవడం, ఫ్లాష్ కార్డులు ఉపయోగిస్తుంటారు చెప్పడం వలన ఆసక్తిగా వినడం జరుగుతుంది. పిల్లలను మంచి సంభాషణకర్తలుగా తయారు చేయడం, పాటలు లయబద్ధంగా, అభినయంతో చేయించడం, రన్నింగ్ బ్లాక్ బోర్డు పైన పిల్లలు స్వేచ్ఛగా రాయడం వలన, పిల్లల్లో వ్రాసే సామర్థ్యం పెంపొందుతుంది. ఆటలు వలన కండరాల అభివృద్ధి జరుగుతుంది, ప్రియదర్శిని న్యూ సిలబస్ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య అందిస్తున్నాము, 3-6 సం. అంగన్వాడీ మెనూ ప్రకారం భోజనంతో ఇవ్వడం జరుగుతుంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షర విజేత, ఏర్గట్ల : ఏర్గట్ల గ్రామానికి చెందిన ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50వేల రూపాయల చెక్కులను గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందచేశారు. వైద్యం నిమిత్తం వివిధ ఆసుపత్రిలలో చికిత్స చేయించుకోగా డబ్బులు వచ్చాయన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాల్కొండ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి కృషి వల్ల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరు చేసినందుకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు బండి మహేష్, ఐ.రాణి, కూరాకుల చిన్న భూమన్న, యస్.రాజా గంగ గౌడ్, యం.సాయిపవన్ లకు అందించారు. ఈ కార్యక్రమములో గ్రామ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

**11,12 జీవోలు సవరింపజేసి, ప్రభుత్వాన్ని ఒప్పించి 5,600 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయించి పదోన్నతులు ఇప్పిస్తాం**

**పీఆర్ టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సుంకరి కృష్ణ**



**అక్షరవిజేత,పాపన్నపేట** ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని 11 12 జీవోలను సవరింపజేసి ప్రభుత్వాన్ని ఒప్పించి 5600 ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు మంజూరు చేయించి పదోన్నతులు ఇప్పించేందుకు పిఆర్టియు రాష్ట్ర శాఖ విశేషంగా కృషి చేస్తుందని మెదక్ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి సుంకర కృష్ణ తెలిపారు బూరుగుపల్లి రాజుపేట్ గాజు రెడ్డి పల్లి సర్జన కూచంపల్లి పాఠశాలల్లో గురువారం పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి గారి సుభాష్ రెడ్డి లు మాట్లాడుతూ ఎస్జిటి ఉపాధ్యాయులు సమస్యలు అన్నింటిని పిఆర్టియు సంఘం పరిష్కరిస్తుందని తెలిపారు గతంలో జటిలమైన ఎన్నో సమస్యలను పిఆర్టియు సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు ప్రభుత్వాన్ని ఒప్పించి ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ ఎల్ఎఫ్ఎల్ పోస్టులు ఏర్పాటు అయ్యేటట్టు కృషి చేసిన సంఘం పిఆర్టియు అన్నారు. 11,12 జీవోలు సవరింపజేసి నూతనంగా 5,600 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయించి, పిఎస్ హెచ్ఎంలు పదివేలకు పెంచి, డిఎడ్ బిఎడ్ అర్హత కలిగిన అందరికీ పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవలే సోమశిల లో జరిగిన పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గంలో ప్రథమ తీర్మానం చేశామని, పిఎస్ హెచ్ఎం ల గురించి ఇటీవలే జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ఉండేట్లు, ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేట్లు పిఆర్టియు సంఘం కృషి చేస్తుందన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు, ఉచిత కరెంటు కూడా పిఆర్టియు సంఘం ద్వారానే సాధ్యమైందని సుంకరి కృష్ణ తెలిపారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు త్వరలోనే పాత పెన్షన్ వర్తింప జీవో ఇప్పించడం జరుగుతుందన్నారు. సిపిఎస్ రద్దు కోసం కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్. అద్యక్షులు ఎల్. మల్లారెడ్డి, జిల్లా , రాష్ట్ర బాధ్యులు రాజేందర్ రెడ్డి, నందరాం రఘుబాబు, సంగమేశ్వర్ , నరేందర్ రెడ్డి. పాల్గొన్నారు.

# 16న తాసిల్దార్ కార్యాలయల ముందు రైతులు ధర్నాలు

**-రైతు ఐక్య కార్య చరణ కమిటీ సభ్యులు పిలుపు**



**అక్షర విజేత, ఆర్మూర్ :** నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని ఎంఆర్ గార్డెన్స్ లో గురువారం రోజున ఆర్మూర్ డివిజన్ రైతు ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మెనీ పేస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి నిబంధనలు, షరతులు లేకుండ రెండులక్షల రుణమాఫీ చేయాలనీ, రైతు భరోసా 7500 రూపాయలు రైతులకు వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. గత నెల 24న ఆర్మూర్ లో రైతు రుణమాఫీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి, నిరసన ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రైతు నిరసన కార్యక్రమంలో రైతు జేఏసీ రైతుల సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి సెప్టెంబర్ 15వరకు గడువు ఇవ్వడం జరిగింది. వారు మరోసారి ప్రభుత్వానికి, అధికార ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. కానీ సెప్టెంబర్ 12న వచ్చిన కూడ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని వారు ఆరోపించారు. రైతు భరోసా యాప్ ల పేరున, తెల్ల రేషన్ కార్డు లేని, రైతుల రైతు కుటుంబాలను నిర్ధారించడం జరుగుతుందని, కానీ నేటి వరకు కేవలం 55 శాతం రైతు కుటుంబాలను నిర్ధారించినట్టుగా అధికారులు చెపుతున్నారని వారు పేర్కొన్నారు. మిగతా వారు బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లిన వారు దేశ రక్షణ కోసం సైన్యంలో పనిచేస్తున్నవారు, భార్య చెనిపోతే భర్త, భర్త చనిపోతే భార్య లాంటి రైతు కుటుంబాల కుటుంబ నిర్ధారణకు ఆ యొక్క యాప్ లో అవకాశం కల్పించలేదని అన్నారు. మరి వీరి ఇలాంటి రైతుల సంగతి ఏంటని రైతు ఐక్య కార్యాచరణ ఆర్మూర్ డివిజన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా 2లక్షల పైన అప్పు వున్న రైతుల సంగతి ఏంటని అడుగుతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా ఇలాంటి సమస్యలకు తగు సరి అయిన మార్గదర్శకం ఇవ్వకపోవడం, రైతు కుటుంబాల నిర్ధారణ అయిన, రైతుల కైనా రుణ మాఫీ చేయకపోవడం, నిరసిస్తూ ఈ నెల 16న అన్ని మండల కేంద్రాలలోని తహశీల్ధార్ కార్యాలయాల ముందు, ఆయా మండలాల రైతులు ధర్నా నిర్వహించాలని ఆర్మూర్ డివిజన్ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. అప్పటికి ఇంకా ప్రభుత్వం దిగి రాక పోతే, ఎలాంటి ఉద్యమానికైనా, వెనుకాడమని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అని ఐక్య కార్యాచరణ కమిటీ రైతు నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు ఇట్టడి లింగారెడ్డి, నూతుల శ్రీనివాస్, దేగాం యాదాగౌడ్, బి.దేవరాం, సుక్కి సుధాకర్, తిరుపతిరెడ్డి, అల్లూరి గంగారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షమే దాడి చేయడం హేయమైన చర్య

**మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



**అక్షర విజేత,** నారాయణఖేడ్ : ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకై పోరాడే ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షమేనని వారిపైన దాడి చేయడం హేమమైన చర్యని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి యూట్యూబర్ని వాడుకొని వారిని కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వారన్నారు, జర్నలిస్ట్ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం బి ఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఇలాగే వంకర బుద్ధితో మాట్లాడితే రానున్న రోజుల్లో ముఖ్యమంత్రికి గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అదే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఎస్కార్ట్ ఇచ్చి బందోబస్తుతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం ఈ ప్రభుత్వం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికల్లో గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు హైకోర్టు నాలుగు వారాలు సమయం ఇచ్చిందని, వారి పైన ఎలాగైనా అనర్హత వేటు పడుతుందని భయంతో ప్రతిపక్షాల పైన దాడులు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయం చేస్తుందని, ఈ రౌడీ రాజకీయాలకు ఎవరు భయపడే ప్రసక్తి లేదని అన్నారు, పోలీస్ వ్యవస్థ కూడా వారు కనుసన్నలలో పని చేస్తుందని, ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపులు సహజమని పదవులు ఎవరికి శాశ్వతం కాదని , పోలీస్ వ్యవస్థ అందరికీ న్యాయం చేసే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైన దాడి చేసిన అరికెళ్ల గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ ముఖ్యమంత్రి దురాహంకారాన్ని మానుకొని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు నెరవేర్చాలి అని అన్నారు. ప్రభుత్వం వంకర బుద్ధి మానుకోకపోతే రానున్న రోజులో ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముజామిల్, మనూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు, మాజీ సర్పంచ్ నజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



**అక్షర విజేత గజ్వేల్:** జగదేవపూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామం లో ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామివారి ఆలయం రిపేర్ నిర్మాణానికి గ్రామ నివాసి కొన్యాల ఒంటి పళ్ళ శ్రీనివాస్ రెడ్డి దేవాలయ గుడి రిపేర్ చేయడానికి విరాళంగా రూ. 100,116 /- రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కోన్యాల ఒంటి పళ్ళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ రిపేర్ కోసం తన వంతు విరాళం గా అందజేయడం ఎంతో అదృష్టం గా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేను సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి దేవాలయాలకు విరాళాలు అందజేయడంలోనే ఆనందం కలుగుతుందని తెలిపారు. దేవాలయాలకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రిపేర్ అవుతున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవాలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా విరాలు ప్రకటించాలని కోరారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,కోమటి కనకయ్య, అలేటి నరసింహ రెడ్డి, హనుమంత రెడ్డి,లోలాకర్ రెడ్డి,ప్రశాంత్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో ఆరోగ్య మహిళా కార్యక్రమం.



**అక్షర విజేత: చిగురుమామిడి:** గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేసే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చిగురుమామిడి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. రామంచ బొమ్మనపల్లి గ్రామాలకు చెందిన మహిళలు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. బొమ్మనపల్లికి చెందిన 32 మంది మహిళలకు బిపి షుగర్ థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి ఏఎన్ఎం ధనలక్ష్మి, రామంచ ఏఎన్ ఎం స్వాతి ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# 28న నేషనల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి:

**నారాయణఖేడ్ కోర్టు జడ్జి మంథని శ్రీధర్**




**అక్షర విజేత, నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈనెల 28వ తేదీన నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి మంతని శ్రీధర్ గురువారం సాయంత్రం 6 గంటలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు సివిల్ క్రిమినల్ కేసులు కక్షిదారులు పరిష్కారం చేసుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు సిద్దయ్యకు సన్మానం



**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా లో ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మార్కుక్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న సిద్దయ్య కు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యి ఈనెల 5వ తేదీన అవార్డు స్వీకరించినందున మార్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ మండల మీ సేవ నిర్వాహకులు సతీష్ శాలువాతో ఉపాధ్యాయులు సిద్దయ్యను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# దొంగతనాలు చేస్తే జైలు పాలు

**ఎస్ ఐ విద్యా చరణ్ రెడ్డి**



అక్షర విజేత,నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మైనార్టీ బాలికల వసతి గృహం వెనుకలతేదీ 11.09.2024 బుధువారం అద్దెకి ఉండే రేగోడే కి చెందిన ప్రభాకర్ వృత్తి ప్రైవేట్ టీచర్ పనిచేస్తున్నారు. రాత్రి అంధజ 1130 నుండి 1200 మధ్య ప్రాంతం లో రాత్రి భోజనం తర్వత వాకింగ్ కొరకు ఇంటి తలుపులు తెరిచి ఉంచి దూరం వెళ్లి 10 నిమిషాల్లో వచ్చేసరికి ఇంట్లో బెడ్‌రూమ్‌లో నుంచి అథని భార్య శ్రీకన్య హ్యాండ్‌బ్యాగ్ దొంగతనం జరిగినట్టుగ గుర్తించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వీళ్లు బైటాకి వెళ్లిన టైమ్‌లో బ్యాగ్ దొంగలించినారని అట్టి బ్యాగ్ లో అంధజ 6.5 తులాల బంగారం 4 తులాల వెండి పట్టగొలుసులు ఉన్నవి అని ప్రభాకర్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగిందని ఖేడ్ ఎస్ ఐ విద్యాచరణ్ రెడ్డి గురువారంపేర్కొన్నారు.తడుపరి వివరాలు మళ్లీ తెలియజేస్తమని తెలిపారు. అనంతరం దొంగతనం చేసిన ఇంటికి వెళ్లిగదులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల పట్టివేత




**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : నగరంలోని 48వ డివిజన్ కార్పొరేటర్ చందుపట్ల వనిత శ్రీనివాస్ ఆదేశాల మేరకు



గురువారం మున్సిపల్ సిబ్బంది వీధి కుక్కల పట్టివేత స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇటీవల వీధి కుక్కలు పలువురిపై దాడులు చేయడంతో ప్రజలు భయందోళనకు గరైన విషయం తెలిసిందే. దీంతో ఆ డివిజన్ లో మున్సిపల్ సిబ్బంది వీధి కుక్కలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

# డిగ్రీ కళాశాలలో ప్రొజెక్టర్ ద్వారా పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ప్రేమ్ రావత్ మహారాజ్ సందేశం




**అక్షర విజేత, నారాయణఖేడ్:**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ప్రేమ్ రావత్ మహారాజ్ వీడియో సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రేమరావత్ మహారాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సమయంలోనైనా నిబ్బరంగా ఉండాలని తెలిపారు. కష్ట సమయాల్లో దృఢంగా ఉండి సమస్యలను శాంతి సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి నారాయణ , అధ్యాపకులు రాములు, హరి, అరుణ్, శ్రీశైలం, జ్యోతి, మిథున్, మరియు ప్రేమ్ రావత్ మహారాజ్ భక్తులు, ప్రేమీ లు పాల్గొన్నారు.

# జంక్షన్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య**



**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** ఎల్కతుర్తి జంక్షన్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కుడా అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో వరంగల్, కరీంనగర్, సిద్దిపేట ప్రధాన రహదారిలో ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతోపాటు సుందరీకరణ చేపట్టడంపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కలెక్టర్ .పరిశీలించారు.

ప్రతిపాదిత జంక్షన్ స్థలంతో పాటు బస్టాండ్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసే అందించాలని కుడా అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఎమ్మార్వో జగత్ సింగ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అడికెపూడి గాంధీ అరెస్ట్

**తెలంగాణ ప్రజల మధ్యన చిచ్చుపెట్టాడని చేస్తున్న కౌశిక్ రెడ్డి**

**నార్సింగి పోలీస్ స్టేషన్ ను ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు**




**అక్షర విజేత రాజేంద్రనగర్**ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి మధ్య నెలకొన్ని వివాదంలో చివరకు బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఏకంగా ఓ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసే వరకూ పరిస్థితులు దారితీశాయి.పీఏసీ చైర్మన్గా గాంధీ ప్రకటించడంతో మొదలైన ఈ వివాదం ఇద్దరి మధ్య తీవ్ర సవాళ్ల వరకూ వెళ్లింది.అరికెపూడి గాంధీ, ఆయన అనుచరులు కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. అరికెపూడి వర్గీయులను కట్టడి చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఒకానొక సందర్భంలో ఆయన అనుచరులు కౌశిక్ ఇంట్లోకి దూసుకెళ్లారు.అటు కౌశిక్ వర్గీయులు సైతం ఎదురుదాడికి దిగడంతో యుద్ధ వాతావరణం కనిపించింది. వివాదం అక్కడితో ఆగకుండా అరికెపూడి అనుచరులు రాళ్లు, టమాటాలను కౌశిక్ ఇంటిపైకి విసిరారు. ఈ దాడితో ఆయన ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి.అక్కడే గాంధీ ధర్నాకు దిగారు. తాను ఇక్కడే ఉన్నానని.. కౌశిక్ రెడ్డి దమ్ముంటే బయటకు రావాలని సవాల్ చేశారు. ఇక పరిస్థితి చేజారుతున్న క్రమంలో పోలీసులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. అక్కడే ఉన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని, మరో నలుగురు కార్పొరేటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి పీఎస్కు తరలించారు.ఈ ఘటనపై దానం నాగేందర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాల యాదయ్య, రాజ్యసభఅనిల్ కుమార్ యాదవ్, స్పందించారు. అరికెపూడి గాంధీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాడిన భాష సరిగా లేదని అన్నారు. ఎవరు ఎవరిపై దాడిచేసినా కాంగ్రెస్ పార్టీ సమర్థించదని, ఈ దాడితో తమ పార్టీకి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే గాంధీ అనుచరులు ఆగ్రహించారని, అరికెపూడి టెక్నికల్ గా బీఆర్ఎస్ సభ్యుడేనని చెప్పారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో** వినాయక నిమజ్జనం సందర్భంగా నిమజ్జనం చేసే ప్రాంతాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్లగొండ లోని వల్లభరావు చెరువును పరిశీలించిన అనంతరం పలు గణేష్ విగ్రహాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిమజ్జన ప్రాంతాలలో అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాలు, నిమజ్జన ప్రాంతాలలో గజ ఈత గాళ్ళ ను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కేటాయించిన మార్గం గుండా వినాయక శోభ యాత్ర నిర్వహించాలని, పోలీసు వారి సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





# ఎంజెపిలో... బస చేసిన కలెక్టర్ ప్రావీణ్య

అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ జిల్లాలో కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం రాత్రి బస చేయునున్నారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలలో గురుకుల పాఠశాల లేదా హాస్టల్ లో ఒక రాత్రి బస కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలకు కలెక్టర్ రాగా ఎన్సిసి విద్యార్థినులు, బ్యాండ్ బృందం ఘనంగా స్వాగతం పలికారు.తరగతి గదులు, బాలికల డార్మెట్రీ, కిచెన్, స్టోర్ రూమ్, పాఠశాల పరిసరాలను తిరిగి కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కమలాపూర్ లోని ఎంజేపీ లో విద్యార్థినులతో కలిసి రాత్రి బస చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులతో మాట్లాడి రాత్రి నిద్ర చేయనున్నట్లు తెలిపారు. ఉదయం విద్యార్థినులతో కలిసి వివిధ కార్యక్రమాలలో



పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.పాఠశాలలోని డార్మెట్రీ లో విద్యార్థినులు, ఉపాధ్యాయినీలతో కలిసి కలెక్టర్ రాత్రి బస చేయనున్నారు డిఇఓ వాసంతి, ఆర్డీవో వెంకటేష్, ఎంజెపి ఆర్సివో రాజ్ కుమార్, ప్రిన్సిపల్ సౌజన్య, పాల్గొన్నారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉద్రిక్త పరిస్థితులు

**సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉద్రిక్త పరిస్థితులు**

**గాంధీని అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్, సెప్టెంబర్ 12, తెలంగాణలో పొలిటికల్ హీట్ నెలకొంది. బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానని సవాల్ చేసిన అరికెపూడి గాంధీ తన అనుచరులతో కలిసి కొండాపూర్‌లోని ఆయన నివాసానికి గురువారం ఉదయం వెళ్లారు. గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని ఇటీవల కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించగా.. దీనిపై గాంధీ సైతం అదే స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భారీగా మోహరించగా.. గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, గుడ్లు, టమోటాలతో దాడి చేశారు. ఇంట్లో పూలకుండీలతో అద్దాలను ధ్వంసం చేశారు. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఒక్కసారిగా లోపలికి దూసుకురావడంతో పోలీసులు సైతం వారిని అదుపు చేయలేకపోయారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్దే అరికెపూడి గాంధీ తన అనుచరులతో బైఠాయించారు. పోలీసులు ఆయన్ను అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేయగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని బయటకు పిలవాలని.. లేకుంటే తననే లోపలికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు, గాంధీ అనుచరుల మధ్య తోపులాట జరిగింది. కొందరు అనుచరులు గేటు తోసుకుంటూ లోపలికి వెళ్లారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతున్న క్రమంలో పోలీసులు గాంధీని అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.బీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటి నుంచి కౌశిక్ రెడ్డి తీరు సరిగ్గా లేదని అరికెపూడి గాంధీ మండిపడ్డారు. ఆయన తీరు వల్లే ఆ పార్టీ ఓటమి పాలైందని.. ఆయన కోవర్టుగా వ్యవహరించారని విమర్శించారు. కౌశిక్ రెడ్డి వ్యక్తిత్వం తెలుసుకోకుండా బీఆర్ఎస్‌లో స్థానం కల్పించారని.. ఆయన ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.కాగా, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. 'అరికెపూడి తనతో పంచాయతీ అని పదే పదే చెబుతున్నారు. బీఆర్ఎస్ బీ ఫాంపై గెలిచి కాంగ్రెస్‌లో ఎలా చేరుతారు.?. భూ పంచాయతీలో సెటిల్‌మెంట్ల కోసమే కాంగ్రెస్ గూటికి వెళ్లారు. ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలి. అరికెపూడి బీఆర్ఎస్‌లో ఉంటూ తెలంగాణ భవన్‌కు రావాలి. అక్కడి నుంచి ఇద్దరం కేసీఆర్ వద్దకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్‌లో చేరితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి. శుక్రవారం ఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి గాంధీ ఇంటికి వెళ్తాం. ఆయన్ను సాదరంగా తోడ్కొని కేసీఆర్ వద్దకు వెళ్తాం. కాంగ్రెస్‌లో చేరలేదని అరికెపూడి అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యే కాబట్టే ఆయన ఇంటికి వెళ్తామంటున్నాం.' అని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.అటు, తన ఇంటి వద్ద అరికెపూడి ఆందోళన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. సామాన్య ప్రజలకు ప్రభుత్వం ఎలా రక్షణ ఇస్తుందని ప్రశ్నించారు. 'హత్య చేయడానికే నా ఇంటి వద్దకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిస్తాం. గురువారం అరికెపూడి గాంధీ చేసిన చర్యకు శుక్రవారం ప్రతిచర్య ఉంటుంది. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డను. దాడి విషయాన్ని సీపీ దృష్టికి తీసుకెళ్దామని ఫోన్ చేస్తే ఎత్తలేదు. శుక్రవారం ఉదయం అరికెపూడి ఇంటికెళ్లి గులాబీ కండువా కప్పుతాం.' అని పునరుద్ఘాటించారు.

రాళ్లతో దాడి... ఉద్రిక్తం

ఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ–కౌశిక్‌రెడ్డి సవాల్–ప్రతి సవాల్ మధ్య వాతావరణం వేడెక్కింది. కౌశిక్‌రెడ్డి విసిరిన ఛాలెంజ్‌ను స్వీకరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రంగంలోకి దిగేశారు. తన ఇంటి నుంచి నేరుగా కొండాపూర్‌లోని కౌశిక్ నివాసానికి చేరుకున్నారు.ఈ క్రమంలో గాంధీ అనుచరులు కౌశిక్‌రెడ్డి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేశారు. గేటు ఎక్కి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే ఇంటిపై గాంధీ మద్దతుదారులు రాళ్లు, చెప్పులు టమాటాలు విసిరారు. దీంతో కౌశిక్ ఇంటి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పరిస్థితి గమనించిన పోలీసులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఇటు గాంధీ మద్దతుదారులు.. అటు కౌశిక్ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కార్యకర్తలను నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా సరే గాంధీ మద్దతుదారులు వెనక్కి తగ్గలేదు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.. నీ ఇంటి కొచ్చా.. దమ్ముంటే బయటకి రా అంటూ డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి కోవర్టు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవర్టుల మూలంగా పార్టీ నాశనం అయ్యిందని దుయ్యబట్టారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని విరుచుకుపడ్డారుమహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతావా అంటూ మండిపడ్డారు గాంధీ. కరీంనగర్ నుంచి నీవు బతకడానికి రాలేదా అంటూ ప్రశ్నించారాయన. క్రిమినల్ అని తెలిసి గవర్నర్ దూరంగా పెట్టింది వాస్తవం కాదా? అంటూ విమర్శించారు గాంధీ.మరోవైపు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అదేస్థాయిలో రెచ్చిపోయారు. తెలంగాణ పవరేంటో రేపు చూపిస్తానన్నారు. ఈ క్రమంలో నాన్ లోకల్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. చివరకు పరిస్థితి గమనించిన పోలీసులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని అదుపులోకి తీసుకుని మరో ప్రాంతానికి తరలించారు.

సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రాజకీయాలు మరోసారి కాకమీద ఉన్నాయి. దీనిపై ప్రెస్‌మీట్ పెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్‌పైన, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై తీవ్ర విమర్శలు చేశారు. సిగ్గు ఉంటే పార్టీ మారిన స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలని అన్నారు. లేకుంటే వారందరికీ చీర గాజులు పంపిస్తానంటూ అన్నారు. వాటిని వేసుకొని తిరగాలని సూచించారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీపై కూడా కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని సవాల్ చేశారు. లేకుంటే తానే గాంధీ ఇంటికి వెళ్లి గులాబీ జెండా ఆయన ఇంటిపై ఎగరేసి వస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెడతానంటూ సవాల్ చేశారు. కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. 11 గంటలకు తన ఇంటికి కౌశిక్ రెడ్డి రాకపోతే 12 గంటలకు తానే స్వయంగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానంటూ సవాల్ చేశారు గాంధీ. కేసీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని తనకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు. కానీ కౌశిక్ రెడ్డి లాంటి బ్రోకర్లతోనే అసలు సమస్య వస్తోందని మండిపడ్డారు. దీంతో అరికెపూడి ఇంటి వద్ద కూడా భారీగా పోలీసులు మోహరించారు. ఆయన్ని కూడా హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మహిళా నేతలు ఫైర్ అయ్యారు. ఆయన చేసిన చీరా గాజుల విమర్శలపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు బీఆర్ఎస్ పుట్టుకే ఫిరాయింపులతో మొదలైందని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీ సులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

## చిన్నారుల పెద్ద మనసు

**– వరద బాధితులకు సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు విరాళం**

**పలువురికి ఆదర్శం**

అక్షరవిజేత, తరిగొప్పుల / జనగామ :ఇటీవల కురిసిన భారీ




వర్షాలకు అతలాకుతలం అయిన ప్రాంతాల వారికీ కాస్త ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో మండలంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం విరాళాలు సేకరణ చెప్పట్టగా పాఠశాలలో చదువుతున్న ఎల్ కేజీ విద్యార్థులు తమకు తోచిన రీతిలో విరాళాలు అందించారు. దీంతో పలువురు పిల్లలు చిన్నవారే కానీ మనసు పెద్దది అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సునీత, ఉపాధ్యాయురాలు ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో లేని 108 అంబులెన్స్

**బీజేపీ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్**



అక్షర విజేత ,నారాయణఖేడ్ : ఖేడ్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి కి విజ్ఞప్తి చేస్తు సిర్గాపూర్ మండల కేంద్రంలో ప్రజలకు అందుబాతులో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.మండల ప్రజలకు ఆరోగ్య పరంగా ఎమర్జెన్సీ లో ఉన్నపుడు అంబులెన్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రైవేట్ అంబులెన్స్ లకు డబ్బులు పెట్టలేక ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా ఉన్నాయి అంటూసిర్గాపూర్ కొత్త మండలం అయినా కూడా ప్రజలకు అంబులెన్స్ చేయలేదని అరుణ్ రాజ్ శేరికార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాం

## ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఈ -తక్షిలా విద్యార్థినిలు ఎంపిక

**వర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు**




అక్షర విజేత,నారాయణఖేడ్ : ఈ నెలలో 14,15 నిజామాబాద్ లో జరగబోయే ఖెలో ఇండియా ఉమెన్స్ సౌత్ జోన్ పోటీలకు ఈ – తక్షిలా విద్యార్థినిలు అర్చన, గ్రేసీశ్వేత ఎంపికైనట్టు తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పి మల్లారెడ్డి, బి విజయ కాంతారావు, రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని అభినందిస్తూ పాఠశాల కరస్పాండ శరత్ కుమార్ పోటీలలో మంచి ప్రతిభ ఘనపరిచారని తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల విద్యార్థుల తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేశారు.